www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -26 ఆదివారం 10 మే 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ఉత్కంఠకు తెర

## నేడు తమిళనాడు కొత్త సిఎంగా విజయ్ ప్రమాణం

. కాంగ్రెస్ (5), సీపీఐ (2), సీపీఎం (2), వీసీకే (2), ఐయూఎంఎల్ (2) పార్టీల మద్దతు -మొత్తం 120 మంది

**విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు**

**మద్దతు లేఖలు సమర్పణ..గంటన్నరకు పైగా చర్చలు**

**గవరనర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత**

**13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన**



**చెన్నై,మే 9(ప్రజావినికిడి):**
తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, **మిగతా 2లో...**



# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

**ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం**

**ప్రమాణం చేయించి గవర్నర్ఆర్ఎన్ రవి**

**హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు**

**చంద్రబాబు సహా పలు సిఎంలు హాజరు**



**కోల్‌కతా, మే 9(ప్రజావినికిడి):**
పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు.**మిగతా 2లో...**

# నేడు ప్రధాని మోడీ హైదరాబాద్ రాక

**నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు**



**హైదరాబాద్,మే 9(ప్రజావినికిడి):**
భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, **మిగతా 2లో...**

# పట్టణీకరణతో భవిష్యత్ లో మరిన్ని సవాళ్లు

**పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**మూసీ పునరుజ్జీవం రాష్ట్ర ప్రగతికి దిక్సూచి**

**అధిగమించే ప్రణాళికల అమలే లక్ష్యం**

**సిగల్ ఫ్రీ సిటీగా హైదారాబాద్**

**హైదరాబాద్ మే 9(ప్రజావినికిడి):**
ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను**మిగతా 2లో...**




# ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు




**అమరావతి, మే 9(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు **మిగతా 2లో...**

# భారత సైన్యంలో కీలక మార్పులు..

## సీడీఎస్, నేవీ చీఫ్‌ల నియామకం

**భారత నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి**

**జనరల్ అనిల్ చౌహాన్ స్థానంలో మే 30న బాధ్యతల స్వీకరణ**

**నౌకాదళ నూతన అధిపతిగా వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ నియామకం**



# బండికి సన్‌స్ట్రోక్

**కేంద్ర మంత్రి కుమారుడిపై పోక్సో కేసు**

**పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో బాధితురాలి తల్లి ఫిర్యాదు**

**మా కుమార్తెని లైంగిక వేధింపులకు గురిచేశాడు రెండుసార్లు ఆత్మహత్యాయత్నం ఆరు గంటల హైడ్రామా తర్వాత కేసు నమోదు..!**

**నాపై హనీట్రాప్ చేశారు : కరీంనగర్ స్టేషన్‌లో బండి సంజరు కొడుకు భగీరథ్ ఫిర్యాదుజీ రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం**



**కరీంనగర్ మే 9 (ప్రజావినికిడి):**
బాలికపై లైంగికవేధింపుల ఆరోపణలతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజరు కుమారుడిపై పేట్ బషీరాబాద్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. బాధితురాలి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వివరాల్లోకెళ్తే.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సుచిత్ర ప్రాంతానికి చెందిన 17 ఏండ్ల బాలికను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజరు కుమారుడు బండి భగీరథ్ లైంగిక వేధింపులకు గురిచేసినట్టు బాధితురాలి తల్లి శుక్రవారం రాత్రి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ప్రకారం, బాధిత బాలికకు బండి భగీరథ్‌తో గత ఏడాది కాలంగా పరిచయం ఉన్నట్టు తెలుస్తోంది. మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా బాలికపై అతను లైంగికదాడికి యత్నించాడని బాధితురాలి తల్లి ఆరోపించింది.**మిగతా 2లో...**

# అగ్ని పరీక్ష సక్సెస్

**అగ్ని క్షిపణి అడ్వాన్స్‌డ్ వేరియంట్‌ను పరీక్షించిన భారత్ !**

**న్యూఢిల్లీ మే 9(ప్రజావినికిడి):**
ఆధునీకరించిన అగ్ని క్షిపణిని భారత్ శుక్రవారం విజయవంతంగా పరీక్షించింది. ఒరిస్సాలోని అబ్దుల్ కలామ్ ఐల్యాండ్ నుండి మల్టిపుల్ ఇండిపెండెంట్‌లీ టార్గెట్‌బుల్ (బహుళ స్వతంత్ర లక్ష్యాలు కలిగిన) రీ ఎంట్రీ వెహికల్ (ఎంఐఆర్‌వి) తో ఈ పరీక్షను చేపట్టారు. ఒకే క్షిపణి ద్వారా వేర్వేరు ప్రదేశాల్లో బహుళ వార్ హెడ్‌లను ప్రయోగించగలిగేందుకు ఈ ఎంఐఆర్‌వి అవకాశం కల్పిస్తుంది. ఈ క్షిపణి వ్యవస్థను**మిగతా 2లో...**



# నేడు సింగపూర్ కి మంత్రి లోకేష్ బృందం

**అమరావతి, మే 9 ((ప్రజావినికిడి):**
ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బృందం సింగపూర్ లో నేటి నుంచి ఐదు రోజుల పాటు పర్యటించనుంది. మొత్తం 15మంది సభ్యుల బృందం ఆదివారం సింగపూర్ చేరుకోనుంది. అయితే మంత్రినారా లోకేష్ రెండు రోజుల పాటు సింగపూర్ లో పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ పర్యటనలో పలు అంశాలపై మంత్రి నారా లోకేష్ బృందంఅధ్యయనం **మిగతా 2లో...**



# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

**మొదటిపేజీ తరువాయి**

అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహితుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి



ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు. గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.



----------

# భారత సైన్యంలో కీలక మార్పులు..

## సీడీఎస్, నేవీ చీఫ్‌ల నియామకం

**భారత నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి**

**జనరల్ అనిల్ చౌహాన్ స్థానంలో మే 30న బాధ్యతల స్వీకరణ**

**నౌకాదళ నూతన అధిపతిగా వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ నియామకం**

**వైస్ అడ్మిరల్ దినేశ్ కుమార్ త్రిపాఠి స్థానంలో మే 31న బాధ్యతలు**

**ఈ కీలక నియామకాలను అధికారికంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం**

**మే 9 (ప్రజావినికిడి):**

భారత రక్షణ దళాల్లో రెండు అత్యంత కీలకమైన నియామకాలు జరిగాయి. దేశ నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్)గా లెఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. అలాగే, నౌకాదళానికి నూతన అధిపతిగా వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్‌ను ఎంపిక చేసింది. ప్రస్తుత సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ మే 30న పదవీ విరమణ చేయనుండగా, ఆయన స్థానంలో సుబ్రమణి బాధ్యతలు చేపడతారు. ఈయన సీడీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు భారత ప్రభుత్వ



సైనిక వ్యవహారాల విభాగం కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తారు. ఇక, నేవీ చీఫ్ వైస్ అడ్మిరల్ దినేశ్ కుమార్ త్రిపాఠి మే 31న పదవీ విరమణ చేయనుండటంతో కృష్ణ స్వామినాథన్ ఆ పదవిని అలంకరించనున్నారు.

**లెఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి నేపథ్యం**

నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ) పూర్వ విద్యార్థి అయిన సుబ్రమణి, 1985లో గర్వాల్ రైఫిల్స్‌లో సైన్యంలోకి ప్రవేశించారు. 35 ఏళ్లకు పైబడిన తన సుదీర్ఘ కెరీర్‌లో అనేక కీలక పదవులు చేపట్టారు. ఆర్మీ వైస్ చీఫ్‌గా, సెంట్రల్ కమాండ్ చీఫ్‌గా, మిలిటరీ ఇంటెలిజెన్స్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు. లండన్‌లోని కింగ్స్ కాలేజీ నుంచి మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ, మద్రాస్ యూనివర్సిటీ నుంచి డిఫెన్స్ స్టడీస్‌లో ఎంఫిల్ పూర్తిచేశారు. కజకిస్థాన్‌లోని భారత రాయబార కార్యాలయంలో డిఫెన్స్ అటాషెగా కూడా సేవలందించారు. సైన్యానికి చేసిన విశిష్ట సేవలకు గానూ పరమ విశిష్ట సేవా పతకం, అతి విశిష్ట సేవా పతకం, సేనా మెడల్, విశిష్ట సేవా పతకం వంటి పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారు.

**వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ నేపథ్యం**

నౌకాదళ నూతన అధిపతిగా నియమితులైన వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ 1987లో నేవీలో చేరారు. ఈయన కూడా ఎన్డీఏ పూర్వ విద్యార్థే. తన కెరీర్‌లో ఐఎన్ఎస్ విక్రమాదిత్య అనే విమాన వాహక నౌకతో పాటు పలు క్షిపణి నౌకలకు కమాండర్‌గా వ్యవహరించారు. వెస్ట్రన్ ఫ్లీట్ కమాండర్‌గా, నేవీ వైస్ చీఫ్‌గా, సదరన్ నేవల్ కమాండ్‌లో చీఫ్ స్టాఫ్ ఆఫీసర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. నేవీలో శిక్షణ ప్రమాణాలను మెరుగుపరచడంలో, ఆపరేషనల్ సేఫ్టీని పర్యవేక్షించే ఇండియన్ నేవల్ సేఫ్టీ టీమ్‌ను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలకు గానూ అతి విశిష్ట సేవా పతకం, విశిష్ట సేవా పతకాలను అందుకున్నారు. ఈ రెండు ఉన్నత నియామకాలతో దేశ రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం కానుందని నిపుణులు భావిస్తున్నారు.

# పట్టణీకరణతో భవిష్యత్ లో మరిన్ని సవాళ్లు

**మొదటిపేజీ తరువాయి**

అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్, సిగల్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. దానికోసం అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే మూడు స్థాయిల విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదనీ, మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలనీ, పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు సిటీలో మల్టీ లెవెల్ పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

శనివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇతర సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావుతో పాటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రధానంగా గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలపై చర్చించారు. అంతకుముందు అధికారులు తాగునీటి సరఫరా, పట్టణాభివృద్ధి, మూసీ పునరుజ్జీవంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పార్లమెంటరీ స్టాండిగ్ కమిటీకి వివరించారు. ఆయా ప్రాజెక్టులను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించేలా చొరవ చూపాలని కమిటీకి అధికారులు విజ్ఞప్తి చేశారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆసక్తి కనబర్చింది.

ఇదో విప్లవాత్మక నిర్ణయమని కమిటీ చైర్‌పర్సన్ శ్రీనివాసులు రెడ్డి ప్రసంసించారు. ఒక నదిని పునరుజ్జీవం చేయడం దేశంలోనే మొదటిదని అభిప్రాయపడ్డారు. ఈ ప్రణాళికపై సీఎం రేవంత్‌రెడ్డిని అభినందించారు. అలాగే రాష్ట్రంలో మహిళాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలనూ కమిటీ సభ్యులు అభినం దించారు. ఈ సందర్భంగా సీఎం



మాట్లాడుతూ రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ భాగాలుగా విభజించి, దానికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకున్నామని చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ పనితీరును అధ్యయనం చేసేందుకు ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో సభ్యులుగా ఉన్న ఎంపీలు అలోక్‌శర్మ, కున్వర్ సింగ్ తన్వర్, లవ్లీ ఆనంద్, మహిమా కుమారి మేవార్, మాలా రాజ్యలక్ష్మిషా, గుమ్మ తనుజా రాణి, హిబి ఎడెన్, సంజరు దినాపాటిల్, రవీంద్రవైకర్, రాజ్యసభ సభ్యులు ఆళ్ల ఆయోధ్యరామిరెడ్డి తదితరులు పాల్గొ న్నారు. అంతకుముందు సీఎం స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్‌తో పాటు సభ్యులను ఘనంగా సత్కరించారు. వారికి తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను అందజేశారు.

'క్యూర్'లో సర్వీస్ సెక్టార్

ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఉన్న ఏరియాను 'క్యూర్'గా గుర్తించి, అక్కడ సర్వీస్ సెక్టార్‌ను అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) బయట, రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) లోపల ఉన్న ప్రాంతాన్ని 'ప్యూర్'గా గుర్తించి మ్యాన్యుఫాక్చర్ సెక్టార్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ప్రాంతాన్ని 'రేర్'గా గుర్తించి అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించి, దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్‌ప్లాన్‌ను ఆవిష్కరించామన్నారు.

మెట్రో రెండోదశను సిఫారసు చేయండి

హైదరాబాద్ మెట్రోరైల్ (హెచ్ఎమ్ఆర్) రెండోదశ ప్రాజెక్ట్‌ను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హెచ్ఎమ్ఆర్ మొదటి దశ ప్రాజెక్ట్‌ను ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి ప్రభుత్వం టేకోవర్ చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో అమృత్ సిటీలు, స్మార్ట్ సిటీలుగా ఎంపికైన పట్టణాలకు నిధుల విడుదలలో జాప్యం జరుగుతున్నదనీ, దాన్ని నివారించాలని కోరారు.

'మూసీ'తో సంస్కృతి అనుసంధానం

మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు తెలం గాణ సంస్కృతిని అనుసంధానం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలి పారు. నగరంలో కాలుష్య నియంత్ర ణకు చర్యలు తీసుకుంటున్నామనీ, దానిలో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెడుతున్నామని చెప్పారు. 'క్యూర్' పరిధిలో ఆటోలకు ఉచి తంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఎలక్ట్రిక్ వాహనా లుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణ యించిందన్నారు. 'క్యూర్' పరిధిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ, హైదరాబాద్ నగరాన్ని విస్తరిస్తామన్నారు

# నేడు ప్రధాని మోడీ హైదరాబాద్ రాక

**మొదటిపేజీ తరువాయి**

ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు

## ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.

# బండికి సన్‌స్ట్రోక్

**మొదటిపేజీ తరువాయి**

ఈ ఘటనల కారణంగా బాలిక మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురై రెండుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు తెలిపింది. కాగా పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. భగీరథ్‌పై కేసు నమోదు నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

**ఆరు గంటల హైడ్రామా తర్వాత కేసు నమోదు..!**

ఇదిలా ఉంటే, తన కుమారుడిపై కేసు నమోదు కాకుండా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజరు తీవ్ర ప్రయత్నాలు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సుమారు ఆరు గంటలపాటు హైడ్రామా నడిచిన అనంతరం పోలీసులు పోక్సో కేసు నమోదు చేసినట్టు సమాచారం. దీనిపై శనివారం ఉదయం నుంచి మీడియాలో వార్తలు రావడంతో కేసు నమోదు చేసినట్టు తెలిసింది. ఇక గతంలో ఉత్తరప్రదేశ్‌లో కూడా బండి భగీరథ్‌పై వివాదాస్పద ఆరోపణలు వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. మహీంద్రా యూనివర్సిటీలో చదువుతున్న సమయంలో ఓ సహ విద్యార్థినిపై దాడి ఘటనలో కూడా ఆయన పేరు వినిపించిన సంగతి తెలిసిందే.

**నాపై హనీట్రాప్ చేశారు : బండి సంజరు కొడుకు భగీరథ్ ఫిర్యాదు**

స్నేహితులతో కలిసి తనతో పరిచయం పెంచుకుని స్నేహం పేరుతో సన్నిహితంగా ఉంటూ తనపై హనీట్రాప్ చేశారని, కావాలని తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజరు కుమారుడు భగీరథ్ కరీంనగర్ స్టేషన్‌లో ఈనెల 8న సాయంత్రం ఇచ్చిన ఫిర్యాదు వెలుగులోకి వచ్చింది. తన కూతురుకు మద్యం తాగించి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడని భగీరథ్‌పై బాధితురాలి తల్లి హైదరాబాద్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. పోక్సో కేసు నమోదు చేయాలనే డిమాండ్ సర్వత్రా వెల్లువెత్తింది. ఈ నేపథ్యంలో భగీరథ్ ముందు రోజే కరీంనగర్‌లో ఫిర్యాదు చేశాడన్న ఎఫ్ఐఆర్ కాపీ ఇప్పుడు బయటకి రావడం గమనార్హం

# అగ్ని పరీక్ష సక్సెస్

శుక్రవారం పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. హిందూ మహా సముద్ర ప్రాంతంలో విస్తారమైన ఏరియాలో వేర్వేరు చోట్ల వివిధ లక్ష్యాలను లక్ష్యంగా చేసుకుని పలు పేలోడ్‌లతో ఈ క్షిపణిని పరీక్షించినట్లు రక్షణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

## నేడు సింగపూర్ కిమంత్రి లోకేష్ బృందం

**మొదటిపేజీ తరువాయి**

చేయనుంది. ఈ పర్యటన విద్యా, పారిశ్రామిక సహకారాలపై దృష్టిసారిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా అంతర్జాతీయ అనుభవ కార్యక్రమాలు,నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను కూడా చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉత్తమపద్ధతులను అమలు చేసేందుకు మంత్రి లోకేష్ సింగపూర్లో నైపుణ్యాభివృద్ధి, ఈ-గవర్నెన్స్, అంతర్జాతీయ భాగస్వామ్యాలను సమీక్షించనున్నారు. రాష్ట్రప్రభుత్వ పాఠశాల విద్యా ప్రమాణాలను ఉన్నతీకరించడానికి, అంతర్జాతీయ టెక్నాలజీ కారిడారు ఏర్పాటు చేయడానికి ఆయన చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు అనుగుణంగా ఈ పర్యటన సాగనుంది. అలాగే ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను కూడా ఈ పర్యటనలో తెలుసుకోనున్నారు. తద్వారామరింత మెరుగైన పాలనా విధానాలను అనుసరించేందుకు ఉన్న అవకాశాలపైఅధ్యయనం చేయనున్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమపాళ్లలోముందుకు తీసుకువెళ్తున్న ప్రభుత్వ గ్రాఫు మరింత పెరిగేలా చేయడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యం. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించిన అనుమతులను ప్రభుత్వంఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. మంత్రి నారా లోకేష్తో పాటు ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్,పీయూష్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు సింగపూర్ పర్యటనలో పాల్గొనను న్నారు. అయితే ప్రణాళిక, ఆర్థిక శాఖ అధికారులు పీయూష్ కుమార్, అనంత్‌శంకర్, సురేంద్ర ఇప్పటికే సింగపూర్ కు చేరుకున్నారు.

# ఉత్కంఠకు తెర

**మొదటిపేజీ తరువాయి**

వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు.

చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ అపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్త్‌లు మాత్రం వద్దని చెప్పింది. 'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 10 మే 2026

# కార్యకర్తలే మా పార్టీ బలం..!

**కన్నతల్లి లాంటి పార్టీ తెలుగుదేశం**

**టిడిపి పుట్టింది హైదరాబాద్ గడ్డపైనే**

**రాబోయే తరాలకు టిడిపితో ఎంతో లాభం**

**2029 ఎన్నికల్లో టిడిపికి పూర్వవైభవం**

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఒక్కని నర్సింహులు**

**షాద్ నగర్ లో పాలమూరు పార్లమెంటు ముఖ్యకార్యకర్తల సమావేశం**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** నిజాయితీ, పట్టుదల, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలమని, అందుకే కార్యకర్తే మా అధినేత అనే స్లోగన్తో ముందుకు పోతున్నామని తెలుగుదేశం పార్టీ పోలిబ్యూరో సభ్యుడు, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సగర్వంగా తెలిపారు. శనివారం పట్టణంలోని వి కన్వెన్షన్ హాల్లో మహబూబ్నగర్ పార్లమెంటు పరిధిలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి పోలిట్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు సామ భూపాల్ రెడ్డి, సెల్లూరి దుర్గా ప్రసాద్లదు అతిథులుగా హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా ముందుగా నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఒక్కని నర్సింహులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అంటే కన్నతల్లి లాంటి పార్టీ అన్నారు. తెలుగుదేశం పార్టీ వచ్చిన. తరువాతే బడుగు,బలహీన వర్గాల వారు చైతన్యవంతులయ్యారని గుర్తుచేశారు. రాజకీయంగా, సామాజికంగా (బడుగులకు పూర్తి న్యాయం టిడిపి పార్టీ ద్వారా సే సాధ్యమయ్యిందన్నారు. టిడిపి పార్టీ అధికారంలోనికి వచ్చిన తరువాత స్వర్గీయ ఎన్టీఆర్ పటేల్,సబ్వారీ వ్యవస్థను రద్దుచేశారన్నారు. దీంతో అప్పటివరకు తెలంగాణలో ఘులు జీ హుజూర్ పాలనలో ఉండేవారని ఆ తరువాతే వారికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. వెనకబడిన తరగతుల సత్తాతోనే తెలుగుదేశం పార్టీ ముందుకు సాగిందన్నారు. ఘుల వద్దకు పాలన అంటూ ఐమిస్ అధికారులను సహితం గ్రామాల్లో పర్యటించేలా చేసి జన్మభూమి వంటి కార్యకమాలు చరిత్రలో నిలిచిపోయాయని అన్నారు. అధికారులను సైతం గ్రామాల్లో పర్యటించలా చేసి జన్మభూమి వంటి కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టి కొందరు తాత్కాలిక లబ్ది పొందినా నేడు వారి పరిస్థితి ఘోరంగా తయారయ్యిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందాల్సిన భూములను పదేళు అధికారం అనుభవించిన పార్టీ ధరణి పేరుతో 25 లక్షల ఎకరాలను మాయం చేసిందన్నారు. అధికారం శాస్వతం చేసుకోవాలనే అత్యాశతో తెలుగుదేశం పార్టీకి చెందిన 15 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ తీసుకుందన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి 1 లక్షా 78వేల సభ్యత్వం ఉందన్నారు. పార్టీని వదలకుండా కష్టపడి ఉన్న ప్రతి కార్యకర్తకి మంచిరోజులు వస్తాయన్నారు. అధికారం లేకపోయినా 23 ఏళ్లు నిజాయితీగా టిడిపి కార్యకర్తలు ఒకే పార్టీలో ఉన్నారన్నారు. తెలంగాణ పోరాటంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారని, చంద్రబాబు నాయుడు కూడా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకోసం లేఖ రాసిన విషయాన్ని గుర్తుచేశారు.



### 2029లో టిడిపికి పూర్వవైభవం.. అరవిందకుమార్ గౌడ్

తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, కార్యకర్తల కృషితో 2029లో తెలంగాణలో టిడిపి పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని టిడిపి పాలిట బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ డ్ అన్నారు. తెలంగాణలో 'ఘులంతా టిడిపి నాయకుల కోసం ఎదరి చూస్తున్నారన్నారునేడు రాష్ట్రంలో పరిస్థితి చూస్తే నవ్వొస్తుందని, జైలుకు పోయి వచ్చిన వారు కూడా రాష్ట్రంలో నూతనంగా పార్టీలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ పది ఏళ్ల పాటు పాలించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పుగా మార్చిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమన్నారు. కార్యకర్తలకు ఎలాంటి భయం వద్దని..2029 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ అంటేనే తెలుగు ప్రజల్లో మంచి గౌరవం ఉందన్నారు. నేటి రాజకీయ పార్టీలను చూసిన ములు వారి పాలనను భరించలేక పోతున్నారన్నారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు నెల్లూరీ దుర్గా ప్రసాద్,సాము భూపాల్ రెడ్డిలు మాట్లాడుతూ, పాలమూరు అంటేనే గతంలో టిడిపికి కంచుకోటని గుర్తుచేశారు. ఆంధ్ర పార్టీ అని ముద్రవేసి కుట్ర పూరితంగా తెలంగాణలో టిడిపి పార్టీ ప్రభావం తగ్గించారన్నారు. ప్రుల మేలు కొరేటిడిపి పార్టీ కోసం నేడు ప్రులంతా వేయి కళ్లతో ఎదిరి చూస్తున్నారని, కార్యకర్తలు మరోసారి ప్రజల మధ్యకు వెళ్లి పార్టీ సత్తా చాటుదారున్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి మాల మాదిగల కోసం 46 ఆశ్రమ పాఠశాలలు కట్టిస్తే ఆ తరువాత క్రమంలో చంద్రబాబు నాయుడు వాటిని 294కు పంచారని గుర్తుచేశారు. టిడిపి పేదల పార్టీని,పేదున కర్తక, కార్మికులంతా టిడిపికి బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నారాయణపేట నియోజకవధ నాయకులు బాలపు,దేవరకడు నియోజ కుర్త నాయకులు జనార్ధన్ నాయుడు,మక్తల్ అశోక్,ఓంప్రకాశ్, నారాయణ పేట నాయకులు రాములు యాదవ్, షాద్నగర్ టిడిపి సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్, దేవేందర్,వీరేశ్ గౌడ్,వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శంకర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆర్చిని ప్రారంభించి కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధి కోసం ముందుకు వచ్చి ఆర్చి నిర్మాణానికి సహకరించిన నక్క శంకర్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గతంలో ఈ కాలనీలో డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణ పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కాలనీలో ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్,సీనియర్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి,జక్కిడి రఘువీర్ రెడ్డి, నక్క దర్శన్ గౌడ్, చంద్రారెడ్డి,రాంచంద్రరెడ్డి, కాలనీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, అధ్యక్షులు రాజ్ కుమార్, జనరల్ సెక్రటరీ జనార్దన్, నర్సిరెడ్డి, అంజయ్య,రాంరెడ్డి, సునీల్,దసత్యనారాయణ,మల్లయ్య, మల్లేశం,రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటా

## సంగారెడ్డి జైలునుంచి క్రిశాంక్ విడుదల



**సంగారెడ్డి,మే 9 (ప్రజావినికిడి):** కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నందుకే తనపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ వ్యాఖ్యానించారు. శనివారం ఉదయం సంగారెడ్డి సెంట్రల్ జైల్ నుంచి క్రిశాంక్ విడుదలయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ఏటీఎం కాద్ద కాల్పులు జరిపి దొంగలు పారిపోయారని, కరీంనగర్ జ్యువెలరీ షాపులో దొంగలు కాల్పులు జరిపి నగలు ఎత్తుకెళ్లారని అన్నారు. సీపీ సుమతికి అర్ధరాత్రి రక్షణ లేకుండా పోయిందని క్రిశాంక్ అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్స్లోనే రక్షణ లేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై కాకుండా శాంతి భద్రతలపై దృష్టి సారించాలని హితవుపలికారు. మీడియా వాళ్లతో కూడా మాట్లాడితే ఎందుకు మాట్లాడావని అడుగుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ ఫోన్లు ట్యాపింగ్, వై÷ హ్యాకింగ్ చేస్తుందన్న అనుమానం కలుగుతోందని క్రిశాంక్ పేర్కొన్నారు.

# అమెరికాలో హైదరాబాద్ యువతి మృతి

## కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు

**హైదరాబాద్,మే9((ప్రజావినికిడి):** అమెరికాలో స్విమ్మింగ్ పూల్లో మునిగి ఓ తెలుగు యువతి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదం రేపింది. వర్జీనియాలో నివాసముంటున్న వీణ అనే యువతి మరణంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రెండు రోజుల క్రితం ఓ ఫంక్షన్లో పాల్గొనేందుకు ఫ్లోరిడా వెళ్లిన ఆమె.. అక్కడే స్విమ్మింగ్ పూల్ వద్ద జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వీణ తల్లిదండ్రులు దేవేందర్ రెడ్డి-సునీత ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని లింగోజిగూడ డివిజన్లో నివాసం ఉంటున్నారు. ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న తమ కుమార్తె మరణ వార్తతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషాదం గురించి తెలుసుకున్న ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నేరుగా వీణ తల్లిదండ్రులు ఉంటున్న నివాసానికి వెళ్లారు. వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వీణ భౌతిక కాయాన్ని వీలైనంత త్వరగా భారత్కు తీసుకొచ్చేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.

# మాజీ ఐపిఎస్ భార్య కేసులు దర్యాప్తు ముమ్మరం

## తనూజ భౌతిక కాయానికి డిజిపి ఆనంద్ నివాళి

**హైదరాబాద్,మే9(ప్రజావినికిడి):** విశ్రాంత ఐపీఎస్ వినయ్ రంజన్ రే భార్య తనూజ హత్య కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. శుక్రవారం తెల్లవారుజామున నేపాలీ గ్యాంగ్ ఆమెను హత్య చేసి బంగారం, నగదుతో ఉడాయించింది. ఈ కేసును సీరియస్గా తీసుకున్న పోలీసులు విచారణను వేగవంతం చేశారు. తనూజను హత్య చేసి పారిపోయిన పని మనిషి కల్పన అండ్ గ్యాంగ్ కోసం 10 బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఇప్పటికే నేపాల్తో పాటు ముంబై, లక్నో, ఢిల్లీకి పోలీసు బృందాలు చేరుకున్నాయి. పని మనిషి కల్పన చరిత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు. గతంలో లక్నోలో కల్పన పని చేసిన ఇంటికి వెళ్లి ఆమె గురించి యజమానులను ప్రశ్నించారు. అయితే, తమ ఇంట్లోనూ భారీగా బంగారం, వెండి, నగదు మాయమైనట్లు పోలీసులకు వారు తెలిపారు. కల్పనతో ఉన్న ఇద్దరు యువకుల గురించీ కూపీ లాగుతున్నారు. హత్య అనంతరం ముగ్గురు నిందితులు నాంపల్లిలో తెలంగాణ ఎక్స్ప్రెస్ రైలు ఎక్కి పారిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మాజీ ఐపీఎస్ ఇల్లు, నాంపల్లి రైల్వేస్టేషన్ సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకున్నారు. వాటి ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు. శనివారం జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో తనూజ అంత్యక్రియలు జరిగాయి. మాజీ ఐపీఎస్ వినయ్ రంజన్ రే భార్య మృతదేహానికి తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ సహా పలువురు ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు.

--------

# మా సైన్యాన్ని లాక్కున్నారు.. మళ్లీ తయారు చేస్తాం..

**2029 లో అధికారమే లక్ష్యంగా పనిచేస్తాం..**

**ఎన్టీఆర్ ఆదర్శాలు.. చంద్రబాబు పథకాలు విస్తృతంగా ప్రచారం..**

**అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఘనత టిడిపిది మాత్రమే..**

**తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు..**

**ఉమ్మడి పాలమూరు జిల్లా టిడిపి పార్లమెంటరీ సమావేశం..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ ఓ తిరుగులేని శక్తి.. కానీ ప్రజల మద్దతుతో గెలిచిన మా నాయకులను, వారి వెన్నంటే ఉండే కార్యకర్తలను బీఆర్ఎస్ నాయకులు లాగేసుకున్నారు.. ఇప్పుడు మళ్లీ సైన్యాన్ని తయారు చేస్తాం.. 2029 ఎన్నికల కల్లా అధికారంలోకి వచ్చేలా పార్టీని విస్తృతం చేస్తాం.. అని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా పార్లమెంటరీ సమావేశాన్ని షాద్ నగర్ పట్టణంలోని వీ కన్వెన్షన్ లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ జిల్లాల విభజన తర్వాత 7 నియోజకవర్గాల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశామని,ముఖ్య నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలు సేకరించామని వెల్లడించారు. 1982లో పార్టీని స్థాపించాక విపరీతమైన రాజకీయ ప్రభావం వల్ల వెట్టి చాకిరీ వ్యవస్థ ఉండేదని, తెలుగులో మాట్లాడే స్వతంత్రం కూడా ఉండేది కాదని గుర్తు చేశారు. అలాంటి తరుణంలో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీ రామారావు తెలుగులోనే మాట్లాడే అవకాశాన్ని కల్పించారని గుర్తు చేశారు. పటేల్, పట్వారి వ్యవస్థలను రద్దుచేసి తాలూకాలను తొలగించి మండల వ్యవస్థను తీసుకువచ్చి నిజమైన స్వాతంత్రాన్ని తెచ్చారని వెల్లడించారు. మండల వ్యవస్థ వచ్చాకే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు నడిచాయని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తి హక్కు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజకీయ అవకాశాలు, వెనకబడిన వర్గాలు, నిరుపేదలకు ఎంపీ, ఎమ్మెల్యేలు, రాజ్యసభ లాంటి అవకాశాలు కల్పించి ముందుకు నడిపారని వెల్లడించారు. వివిధ రంగాలలో ఉన్న వారికి రాజకీయాలను పరిచయం చేసిన ఘనత ఎన్టీ రామారావు కు దక్కుతుందని అన్నారు.

### ఎన్టీఆర్ ఆశయాల వైపు బాబు..

ఎన్టీ రామారావు ఆశయాలను కొనసాగిస్తూ తర్వాత కాలంలో చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయిలో తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. జన్మభూమి ద్వారా అధికారులను ప్రజల వద్దకే రప్పించడం, మహిళా పొదుపు సంఘాల ఏర్పాటు, వాటర్ షెడ్ల ద్వారా చెరువుల సంరక్షణ, చదువుల పండుగ ద్వారా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించడం, అందరికీ విద్యా అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక 53 సార్లు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు ఉల్ఫెన్ సన్,మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ లాంటి వాళ్లను ఇక్కడికి తీసుకు వచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారుకార్యకర్తల కోసం సంక్షేమ నిధి, బీమా వంటివి ఏర్పాటు చేసిన మొట్టమొదటి పార్టీ తెలుగుదేశం అని అన్నారు.



### రాజకీయంగా ఎదుగుతాం..

తెలంగాణలో తిరుగులేని శక్తిగా ఉన్న తెలుగుదేశం పార్టీకి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ద్రోహం చేసిందని మాజీ ఎమ్మెల్యే బకతకని నర్సింహులు అన్నారు. తమ పార్టీ గుర్తుపై గెలిచిన వారిని వారి పార్టీలోకి లాక్కొని తెలుగుదేశం పార్టీని నిర్వీర్యం చేసే పరిస్థితి కల్పించారన్నారు. అయితే తెలుగుదేశం పార్టీకి నేటికీ నమ్మకమైన నాయకులు, కార్యకర్తలు, అభిమానించే ప్రజల అండ ఉందని స్పష్టం చేశారు. అందుకే మండల కమిటీలు, జిల్లా కమిటీలు, పార్లమెంటు, నియోజకవర్గ కమిటీలు నిర్వహించి తిరిగి సైన్యాన్ని



కూడగట్టుకుంటామని వెల్లడించారు. మూడేళ్ల అనంతరం రానున్న ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధమవుతామని స్పష్టం చేశారు. 2029లో అధికారంలోకి వచ్చేలా పనిచేస్తామని స్పష్టం చేశారు. యువతకు అవకాశాలు ఇచ్చి వారి సూచనలు సలహాలతో, అదేవిధంగా సీనియర్ నాయకుల ఆలోచనలతో ముందుకు వెళదామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ, మాజీ పార్టీ ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి,మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్, పార్లమెంటరీ పరిధిలోని అదేవిధంగా ఏడు నియోజకవర్గాల నుండి పార్టీ ఇన్చార్జిలు ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మీడియా ముసుగులో వసూల్ రాజాలు







- వీళ్ళ దోపిడీ రాజ్యాన్ని పట్టించుకోని యజమాన్యాలు
- ఐటమ్ తీసుకోవడం తప్ప.. ప్లే చేయడం లేదు..
- గోషామహల్‌లో ఎలక్ట్రానిక్ మీడియా పేరుతో కొత్త దందా.?
- అక్రమ నిర్మాణాల వద్ద వసూళ్లకే వీళ్ళ ప్రాధాన్యత, అవినీతి అధికారులకు అండగా వీళ్లే..
- దాదాపు పది ప్రముఖ ఛానల్ ల పేరుతో వసూళ్లరాయుళ్లుగా వ్యవహరిస్తున్న రిపోర్టర్లు..
- ఈ రిపోర్టర్లను అడ్డుపెట్టుకొని అవినీతి అక్రమాలకు బరితెగిస్తున్న అధికారులు..
- గోషామహల్ లో అక్రమ నిర్మాణాలపై ఎవరు రాసిన, ఎవరు వచ్చిన,
- మేము ఊరుకోం అంటూ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు అండదండలు..













**హైదరాబాద్,(ప్రజావినికిడి):**

మాది ప్రముఖ ఛానల్..
వార్త వేస్తాం.. ఛానల్‌లో ప్లే చేస్తాం..అంటూ లోగోలు పట్టుకొని మొదలయ్యే మాటలతో కొంతమంది రిపోర్టర్లు వార్తలు సేకరిస్తారు వాళ్ళ దగ్గర ఖర్చులు అంటూ కావలసింది దండుకుంటారు తర్వాత అంతే ఒక్క ఐటెం ప్లే అయితే ఒట్టు ఇప్పుడు సెంట్రల్ జోన్ పరిధిలో గోషామహల్ నియోజకవర్గంలో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లతో భయానికి మరో పేరుగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన కొందరు స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు ఇప్పుడు అక్రమ నిర్మాణాల చుట్టూ తిరుగుతూ మేము స్థానికులం మేమే వసూలు చేసుకోవాలి, మాకు ఈ నియోజకవర్గం రాసిచ్చారు మా జాకీర్ అన్నట్లు 'సెట్టింగ్ సంస్కృతి'కి తెరలేపారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అక్రమ నిర్మాణాలు ఎక్కడ కనిపించినా అక్కడికి ముందుగా అధికారుల కంటే కొందరు మీడియా వ్యక్తులే చేరుతున్నారని, "ఇక్కడ ఎవ్వరూ రాయకూడదు.. ముందు మాతో మాట్లాడాలి.. అంటూ దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. వీళ్లకు గోషామహల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరిస్తూ వీళ్లు వసూలు చేస్తున్న దాంట్లో అధికారులకు వాటాలు ఇస్తున్నారన్న స్థానికుల ఆరోపణలు ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులతో కుమ్మక్కై అవినీతి, అక్రమాలకు అండగా ఉంటూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఇప్పుడు గోషామహల్ ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సీనియర్లమని చెప్పుకుంటూ ఇలా అవినీతి అక్రమాలను ప్రోత్సహించే రిపోర్టర్లతోనే సమాజంలో జర్నలిజం అనే పదం ప్రస్తుత పట్టిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వార్తల కంటే వసూళ్లకే ప్రాధాన్యం.?

స్థానికుల మాటల్లో చెప్పాలంటే "లోగోలు మాత్రం వంద పెడతారు, ఐటమ్ మాత్రం ఒక్కటీ ప్లే కాదు." చిన్న నిర్మాణం నుంచీ పెద్ద కమర్షియల్ బిల్డింగ్ వరకు ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘనలు కనిపిస్తే అక్కడ కొందరు రిపోర్టర్లు గుంపులుగా చేరి మేము లోకల్ దాదాపు పది మందిని ఉన్నాము అని 'డీల్' మాట్లాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకరికి కాకుండా దాదాపు పదిమంది వరకు కలిసి అక్రమ నిర్మాణాల వద్ద హల్చల్ చేస్తూ, "ఎవరికి ఇవ్వొద్దు.. మాకే ఇవ్వాలి" అంటూ ఒత్తిడి తెస్తున్నారట. ప్రజల సమస్యలు, కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు,రోడ్ల దుస్థితి,నీటి ఇబ్బందులు, పారిశుధ్య సమస్యలు,ట్రాఫిక్ నరకం,ఇలా సెంట్రల్ జోన్ మొత్తంలో ప్రజలు పడుతున్న కష్టాలపై స్టోరీలు చేయడానికి కనీస అవగాహన కూడా ఉండదు. సమస్యలపై ఇక్కడ కొంతమంది రిపోర్టర్లకు సమయం దొరకదని అక్రమ నిర్మాణాల దగ్గర మాత్రం గంటల తరబడి గుమిగూడుతున్నారనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. మంగళ హాట్, ప్రకాష్ టాకీస్ వద్ద రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏకంగా అక్రమ సెల్లార్, దాదాపు 8 అంతస్తుల వరకు అక్రమ అంతస్తులతో కమర్షియల్ గోదాముల కోసం భారీ నిర్మాణాలు చేస్తుంటే వాటికి అండగా ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు నిలబడి టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి మహేందర్ కు సహకరిస్తూ జిహెచ్ఎంసి ఆదాయానికి గండికోడుతూ సమాజ శ్రేయస్సును గంగలో కలిపి ధనార్జన లక్ష్యంగా వ్యవహరిస్తురన్న ఆరోపణలు ఉన్నాయి.

## మీడియా ముసుగులో గూండాయిజం.?

"మీడియా" అనే పవిత్ర వృత్తిని కొందరు వ్యక్తిగత సంపాదనకు వేదికగా మార్చేశారనే ఆగ్రహం స్థానికుల్లో పెరుగుతోంది. గోషామహల్ ప్రాంతంలో కొందరు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల పేరు వినగానే బిల్డర్లు, చిన్న వ్యాపారులు, కాలనీ వాసులు భయపడే పరిస్థితి నెలకొన్నదని సమాచారం. "ఐటమ్ వేస్తాండ ఛానల్‌లో బ్లాస్ట్ చేస్తాం.."అంటూ బెదిరింపులకు దిగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వార్త ప్రసారం చేస్తామంటూ డబ్బులు తీసుకుని చివరికి వార్తను పూర్తిగా పక్కన పెట్టేస్తున్న ఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలా మీడియా విశ్వసనీయతను కొందరు రిపోర్టర్లు దిగజార్చడం వల్ల నిజాయితీగా పనిచేస్తున్న జర్నలిస్టుల ప్రతిష్ట కూడా దెబ్బతింటోందని సీనియర్ పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఛానల్ యాజమాన్యాలు స్పందించాలా.?

ప్రముఖ ఛానళ్ల పేర్లను వాడుకుంటూ కిందిస్థాయి రిపోర్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై ఆయా ఛానల్ యాజమాన్యాలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎవరు నిజమైన రిపోర్టర్,ఎవరు పేరును అడ్డంగా పెట్టుకుని దందా చేస్తున్నారో గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సెంట్రల్ జోన్ గోషామహల్ పరిధిలో కొంతమంది ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ల వ్యవహారం తీవ్రస్థాయికి చేరింది కేవలం ధనార్జనే లక్ష్యంగా దాదాపు పదిమంది ఒక్కటై స్టాఫ్ రిపోర్టర్లు బ్యూరోలు అంటే కూడా అర్థం తెలవని రీతిలో వీళ్ళ వ్యవహారం చూస్తుంటే సమాజమే సిగ్గుపడే దుస్థితి నెలకొంది ఇలాంటి తెలివిలేని కొంతమందికి ప్రముఖ ఛానల్లో ఇలా అవకాశం ఇచ్చారు అర్థం కాని పరిస్థితి నెలకొన్నది.

ప్రజల సమస్యలను, అవినీతి అక్రమాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన మీడియా రిపోర్టర్లు అక్రమ నిర్మాణాలకు కవచంగా మారి వార్తలు రాయడానికి వెళుతున్న రిపోర్టర్లను అడ్డుకోవడం చూస్తుంటే వీళ్ళు ఎంత నీచ స్థాయికి దిగజారిపోయారో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి కొందరి మూర్ఖుల వల్ల పూర్తి గా జర్నలిజానికే మాయని మచ్చగా మారింది.వీళ్లకు కేవలం డబ్బు సంపాదన తప్ప వార్తలు ప్రచురణ చేయాలి అన్న కనీస ఇంగిత జ్ఞానం కూడా లేదన్న ఆరోపణలు ఉన్నాయి.లోగో పట్టుకొని డబ్బులు వసూలు చేయడం ఎవరైనా సమావేశం పెట్టారంటే వందల కొద్ది లోగోలు పెట్టి రిపోర్టర్లు వద్దు రా బాబు అనే దుస్థితికి తీసుకువచ్చిన ఘనత ఇలాంటి దరిద్రుల వల్లే మారిందన్న విమర్శలు ఉన్నాయి. ఇలాంటి రిపోర్టర్ల వల్ల ప్రజాస్వామ్యానికి ప్రమాద ఘంటికలు మోగినట్టేనని సామాజిక వర్గాలు హెచ్చరిస్తున్నాయి. సెంట్రల్ జోన్ గోషామహల్‌లో జరుగుతున్న ఈ వ్యవహారాలపై మీడియా సంస్థలు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టి ప్రముఖ చానళ్ల పేరుతో అక్రమార్కులకు సహకరిస్తున్న రిపోర్టర్లను వెంటనే తొలగించాలని స్థానికులు మీడియా యజమాన్యాలను కోరుతున్నారు.

---

# రైతులంటే పట్టింపులేని సిఎం రేవంత్

## అకాల వర్షాలతో నష్టపోయినా చర్యలు లేవు

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట,మే9(ప్రజావినికిడి):**



అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## మూడు నెలల్లో దరఖాస్తుల క్లియరెన్స్

## క్లస్టర్ల వారీగా సమస్యల సేకరణ

## నెలాఖరు నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళు

**తిరుమలాయపాలెం/, మే 9 (ప్రజావినికిడి):**

ప్రజా దర్బార్‌లో వచ్చే ప్రతి దరఖాస్తును మూడు నెలల్లో పరిష్కరించేలా పక్కా కార్యాచరణ రూపొందించినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం తిరుమలాయపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటివరకు నిర్వహించిన సభల్లో 14,700 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో అధికంగా ఇందిరమ్మ ఇళు, భూ సమస్యలు, పింఛన్లు, ఉచిత విద్యుత్‌కు సంబంధించినవేనని తెలిపారు. అక్కడికక్కడే పరిష్కరించే వీలున్న వాటిని స్పాట్‌లోనే పూర్తి చేస్తున్నామని, మిగిలిన సమస్యలను మూడు నెలల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

**నెలాఖరు నుంచి రెండో విడత ఇళ్లు**



ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా లబ్ధిదారుల మహిళల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. మే నెలాఖరు నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రకటించారు.

**ధరణి సమస్యలకు 'భూ భారతి'**

గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి విమర్శించారు. ఒకే సర్వే నంబర్‌లో కొంత భూమి సేకరణ జరిగినా మొత్తం భూమిని నిషేధిత జాబితాలో చేర్చడం వంటి తప్పిదాలు జరిగాయని పేర్కొన్నారు. వాటి పరిష్కారానికే 'భూ భారతి' కార్యక్రమాన్ని తీసుకొచ్చామని చెప్పారు. సాదా బైనామా దరఖాస్తులను పేదలకు న్యాయం జరిగేలా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**రైతులకు భరోసా**

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని, వరితో పాటు మొక్కజొన్నను కూడా పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇప్పటికే రూ.2 లక్షల లోపు రుణమాఫీ అమలు చేశామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్‌బాబు, ఆత్మ కమిటీ చైర్మన్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 13లోగా మెజార్టీ నిరూపించుకోవాలి

**ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర**
**తమిళనాడు కొత్త సిఎంగా విజయ్**
**విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు**
**నేడు పది గంటలకు సిఎంగా విజయ్ ప్రమాణం**
**మద్దతు లేఖలు సమర్పణ..**
**గంటన్నరకు పైగా చర్చలు**
**గవర్నర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత**
**13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని**
**గవర్నర్ సూచన**
**ప్రభుత్వానికి బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం**



**చెన్నై, మే 9, (ప్రజావినికిడి):**
తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు.

చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ అపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్త్‌లు మాత్రం వద్దని చెప్పింది. 'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం' అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ మీడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయూఎంఎల్ వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే వామపక్షాలు కూడా క్యాబినెట్ పదవులు వద్దని చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో చెన్నై సమీపంలో టీవీకే ఎమ్మెల్యేలు ఉంటున్న రిసార్ట్ బయట భద్రతను భారీగా పెంచారు. ప్రస్తుతం విజయ్‌కు మద్దతు ఇస్తున్న సభ్యుల సంఖ్య 120కి చేరింది.పార్టీల వారీగా సంఖ్యాబలం ఇలా ఉన్నాయి. టీవీకే : 107, కాంగ్రెస్ : 5, సీపీఐ : 2, సీపీఎం : 2, వీసీకే : 2, ఐయూఎంఎల్: 2 ఉన్నాయి.

# కేరళంపై కాంగ్రెస్ మల్లగుల్లాలు

## సిఎం ఎవరనేదానిపై తేల్చుకోలేని పార్టీ -నేడు స్పష్టత వచ్చే అవకాశం ఉందన్న పార్టీ నేతలు




**న్యూఢిల్లీ/ తిరువనంతపురం, మే 9, (ప్రజావినికిడి)::**
తమిళనాట ముఖ్యమంత్రి పదవిపై ఏర్పడిన సందిగ్ధత వీడడంతో ఇప్పుడు అందరి దృష్టి పొరుగు రాష్ట్రం కేరళపై పడింది. ఫలితాలు వెలువడి ఐదు రోజులు గడుస్తున్నా.. సీఎం ఎవరనే దానిపై ఇంకా స్పష్టతరాలేదు. సీఎం ఎంపికపై దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సమావేశం జరిగినప్పటికీ.. సీఎం పేరును మాత్రం వెల్లడించలేదు. దీంతో ఆదివారం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయఢంకా మోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పర్యటించిన ఏఐసీసీ పరిశీలకులు ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు శుక్రవారం నివేదిక సమర్పించారు. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం 4 గంటలకు ఖర్గే నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి రాహుల్ గాంధీ, కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్, సీఎం పదవి రేసులో ఉన్న వీడీ సతీషన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల హాజరయ్యారు. కీలక సమావేశం ముగిసిన అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ మీడియాతో మాట్లాడారు. సీఎం అభ్యర్థి ఎవరనే దానిపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు సంయమనం పాటించాలని కోరారు. నాయకత్వ ఎంపికపై అధిష్ఠానం సమష్టిగా నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు సీఎం ఎవరనేది ప్రకటించే ముందు మరోసారి చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# చంద్రబాబు, పవన్ నివాసాలకు మోడీ?



**హైదరాబాద్, మే 9,(ప్రజావినికిడి):**ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా నగరంలోని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసాలకు ప్రధాని వెళ్లే అవకాశముంది. ఇప్పటికే చంద్రబాబు, పవన్ నివాస మార్గాల్లో భద్రతా సిబ్బంది ప్రధాని కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. పవన్ కళ్యాణం ముక్కు సర్జరీతో రెస్ట్ తీసుకుంటున్నారు. చంద్రబాబు శనివారం బెంగాల్ సిఎం సువేందు అధికారి ప్రమాణానికి కూడా హాజరయ్యారు.

# శ్రీశైలం భక్తులకు సైబర్ నేరగాళ్ల టోపీ

## నకిలీ వెబ్‌సైట్‌తో దర్శనం, రూమ్ బుకింగ్స్



**నంద్యాల, మే 9, (ప్రజావినికిడి):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో మరోసారి సైబర్ నేరగాళ్ల నకిలీ వెబ్‌సైట్ల దందా బయటపడింది. ఢిల్లీకి చెందిన 27 మంది భక్తులను సైబర్ కేటుగాళ్లు మోసం చేసిన ఘటన కలకలం రేపుతోంది. భక్తులు వసతి కోసం 'మల్లికార్జున సదన్' పేరుతో ఉన్న నకిలీ వెబ్‌సైట్ ద్వారా రూమ్స్ బుక్ చేసుకున్నారు. ఫేక్ ఐడితో భక్తుల నుంచి రూ.15,000 వసూలు చేసినట్లు తెలిసింది. ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేసిన తర్వాత భక్తులు శ్రీశైలం చేరుకున్నప్పుడు అసలు విషయం బయటపడింది. మల్లికార్జున సదన్ వద్దకు చేరుకున్న భక్తులు తమ బుకింగ్‌లు రికార్డులో లేకపోవడంతో మోసపోయినట్లు గుర్తించారు. వెంటనే వారు ఆలయ అధికారులను, పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ఇదే మల్లికార్జున సదన్ పేరుతో నకిలీ వెబ్‌సైట్‌లు సృష్టించి భక్తులను మోసం చేశారు. సైబర్ నేరగాళ్లు మళ్లీ అదే విధంగా భక్తులను టా÷-గ్గ÷ట్ చేయడం ఆందోళన కలిగిస్తోంది. సైబర్ కేటుగళ్ళ చేతిలో మోసపోయిన 27 భక్తులకు ఆలయ ఈవో శ్రీనివాసరావు ఉచితంగా దర్శనం, వసతి కల్పించారు .

-------------

# ఆగస్ట్ కోటా తిరుమల సేవా టిక్కెట్లు

## 18న విడుదల చేయనున్న టిటిడి

**తిరుమల, మే 9, (ప్రజావినికిడి):**తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆగస్టు నెల కోటాను తితిదే ఈ నెల 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల రిజిస్ట్రేషన్ కోసం 20న ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లాటరీలో ఎంపికైన భక్తులు ఈ నెల 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నంలోపు సొమ్ము చెల్లిస్తే టికెట్లు మంజూరవుతాయి. 21న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా మధ్యాహ్నం 3 గంటలకు విడుదలవుతుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం కోటా, 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన కోటా అందుబాటులో ఉంటుంది. మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన కోటా విడుదలవుతుంది.25న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు అ÷-దదె గదుల బుకింగ్ కోటా విడుదల చేస్తారు. భక్తులు వెబ్‌సైట్‌లో సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని తితిదే సూచించింది.

# అక్కా చెల్లెళ్లను ఢీకొన్న కారు

## అక్క మృతి..గాయాలతో ఆస్పత్రిలో చెల్లెలు

**హైదరాబాద్, మే 9, (ప్రజావినికిడి):**\[గరంలోని వనస్థలిపురం పీఎస్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. అక్కాచెల్లెళ్లను కారు ఢీకొట్టింది. చింతల్‌కుంట వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అంజలి (19) మృతిచెందగా, ఆమె సోదరి పూజిత (17)కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు డయల్ 100కు కాల్ చేయడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. సోదరి పూజితను అంజలి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షకు తీసుకెళ్లింది. పరీక్ష అనంతరం విజయవాడ హైవే సర్వీసు రోడ్డులో నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా వారిద్దరినీ కారు ఢీకొట్టింది. అతివేగమే ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన పూజితను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రొద్దుటూరులో రోడ్డు విస్తరణ పనులకు మంత్రి శ్రీకారం

**కడప, మే 9,(ప్రజావినికిడి):**
వైకాపా హయాంలో ఆర్‌అండ్‌బీ శాఖను జగన్ నిర్వీర్యం చేశారని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శించారు. వైఎస్‌ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులోని కొర్రపాడు రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డితో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.5కోట్లతో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విధ్వంసంతో జగన్.. అభివృద్ధితో కూటమి పాలన ప్రారంభమైందన్నారు. వైకాపా పాలనలో రోడ్లన్నీ గుంతలమయమేనని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే రూ.1,080 కోట్లతో రోడ్లపై గుంతల్లేని రాష్ట్రంగా మార్చామని చెప్పారు.

# అనిల్ అంబానీ కార్యాలయాల్లో సిబిఐ సోదాలు




**ముంబై, మే 9, (ప్రజావినికిడి):**
ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన కార్యాలయాల్లో సీబీఐ సోదాలు చేపట్టింది. అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ కంపెనీలైన రిలయన్స్ టెలికాం లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ్గ÷నాన్స్ లిమిటెడ్, రిలయన్స్ హోమ్ ్గ÷నాన్స్ లిమిటెడ్‌లపై నమోదైన కేసులకు సంబంధించి ఈ సోదాలు జరిపినట్లు తెలుస్తోంది. బ్యాంక్ మోసం కేసు (శిజీనీ ÷బిసజీబీట ఇ-జీబ।)లో ముంబయిలోని ఆయనకు సంబంధించిన 17 ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించినట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) శనివారం తెలిపింది. కంపెనీల డైరెక్టర్ల నివాసాలు మధ్యవర్తిత్వం వహించిన సంస్థల కార్యాలయాల్లోనూ సోదాలు జరుపుతున్నట్లు సీబీఐ అధికారులు వెల్లడించారు. ఒకే చిరునామా నుంచి పలు మధ్యవర్తి కంపెనీలు పనిచేస్తున్నట్లు గుర్తించామని.. దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయల మోసాలకు పాల్పడినట్లు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎల్ఐసీ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్‌పై ఇప్పటికే ఏడు కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే సీబీఐ ఇప్పటికే పలుమార్లు అనిల్ అంబానీ కార్యాలయాల్లో సోదాలు చేపట్టింది.

# 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

## రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు

## వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి నారాయణ సమీక్ష

**విశాఖపట్నం, మే 9(ప్రజావినికిడి):** రానున్న 50 ఏళ్లలో విశాఖ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సెమీ రింగురోడ్డు నిర్మిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ అన్నారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు. వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి అధికారులతో నారాయణ సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరం. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించాం. మాస్టర్‌ప్లాన్ అంశంలో వచ్చిన వినతులపై ఈ సమావేశంలో చర్చించాం. ఎమ్మెల్యేల నుంచి అందిన వినతుల్లో 90 శాతం పరిష్కరించాం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ విస్తరించి ఉంది. ఈనెల చివరి నాటికి సెమీ రింగురోడ్డు డీపీఆర్ సిద్ధమవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రూ.14వేల కోట్లతో తాగునీటి ప్రాజెక్టు వస్తోంది. ఇది పూర్తయితే 95 శాతం ఇళ్లకు తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. మాస్టర్ ప్లాన్ మేరకు విశాఖ పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ఎ÷-లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవసారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు. మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ కారిడార్ ఆధారంగా సమీక్ష సమావేశం జరిగిందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుతోందన్నారు.




# బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం

## అశేషంగా హాజరైన ప్రజలకు అభివాదం

**కోల్‌కతా, మే 9(ప్రజావినికిడి):**



పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రజలకు సాష్టాంగ వందనం చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. భారీ సంఖ్యలో హాజరైన ప్రజలను చూసిన ప్రధాని మోదీ ముందుగా చేతులు ఊపుతూ అభివాదం చేశారు. అనంతరం మోకాళ్లపై కూర్చుని, చేతులు జోడించి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ చరిత్రలో బీజేపీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. తమకు మద్దతుగా నిలిచిన ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విధంగా తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు హాజరయ్యారు. దాదాపు పదిహేనేళ్లు పశ్చిమ బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీ తాజా ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గతంలో తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్న సువేందు అధికారి, ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నేతగా ఎదిగారు. బెంగాల్‌లో బీజేపీ విజయంలో కీలక పాత్ర పోషించి ఏకంగా ముఖ్యమంత్రి అయిపోయారు.

# ప్రధాని మోడీ ఆత్మీయ పరామర్శ

## 97 ఏళ్ల మఖన్‌లాల్ సర్కార్‌కు పాదిభివందనం

**కోల్‌కతా, మే 9(ప్రజావినికిడి):**



పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పశ్చిమ బెంగాల్ కొత్త ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వేదికపై 97 ఏళ్ల వృద్ధుడు మాఖన్ లాల్ సర్కార్ పాదాలకు మోదీ నమస్కరించడం చర్చనీయాంశంగా మారింది. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వేదికపై మాఖన్ లాల్ సర్కార్‌ను సన్మానించి, కౌగలించుకున్న ప్రధాని, అనంతరం ఆయన కాళ్లకు నమస్కరిం చారు. బెంగాల్‌లోని సిలిగురికి చెందిన మాఖన్ లాల్ సర్కార్ బీజేపీ సీనియర్ నాయకుడు. ఆయన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి సన్నిహితుడిగా మెలిగారు. ఆయనకు సహాయకుడిగా పని చేశారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం జరిగిన అంతిమ యాత్రలో కూడా మాఖన్ లాల్ పాల్గొన్నారని బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య తెలిపారు. కాంగ్రెస్ పాలన సమయంలో దేశభక్తి గీతం పాడినందుకు ఢిల్లీ పోలీసులు మాఖన్ లాల్ సర్కార్‌ను అరెస్టు చేసిన సంఘటనను కూడా బీజేపీ నేతలు గుర్తు చేసుకున్నారు. కోర్టులో క్షమాపణ చెప్పడానికి కూడా మాఖన్ లాల్ నిరాకరించారట. కోర్టులో కూడా అదే పాటను మళ్లీ పాడారట. దీంతో న్యాయమూర్తి.. మాఖన్ లాల్ తిరుగు ప్రయాణ ఖర్చులకు అవసరమైన వంద రూపాయలు ఇవ్వాలని ఆదేశించారట. బెంగాల్‌లో తొలిసారి బీజేపీ అధికారంలోకి రావడంతో ఆ సీనియర్ నాయకుడికి బీజేపీ నేతలు తగిన గౌరవం కల్పించారు.

# థాయ్‌లాండ్ గబ్బిలాల్లో కొత్త కరోనావైరస్.. మానవులకు సోకే ప్రమాదం!

**మే 9(ప్రజావినికిడి):**



థాయ్‌లాండ్ శాస్త్రవేత్తలు గబ్బిలాల్లో ఓ కొత్త రకం కరోనావైరస్‌ను గుర్తించారు. ఇది భవిష్యత్తులో మానవులకు సోకే ప్రమాదం ఉందని వారి పరిశోధనలో తేలింది. యూనివర్సిటీ ఆఫ్ టోక్యోతో సహా పలు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో జరిగిన ఈ కీలక అధ్యయనం, ప్రముఖ సైన్స్ జర్నల్ 'సెల్'లో ప్రచురితమైంది.

**పరిశోధనలో ఏం తేలింది?**

ఈ కొత్త వైరస్... కోవిడ్-19 మహమ్మారికి కారణమైన SARS`CoV-2, గతంలో విజృంభించిన SARS`CoV-1 వైరస్‌ల కుటుంబమైన 'సార్బెకోవైరస్'కు చెందినది. ఇది మానవ కణాల్లో ఉండే ACE2 రిసెప్టర్‌లకు అతుక్కునే సామర్థ్యాన్ని కలిగి ఉందని పరిశోధకులు కనుగొన్నారు. SARS`CoV`2 కూడా ఇదే మార్గం ద్వారా మానవ శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఈ లక్షణం వల్లే దీనిపై ఆందోళన వ్యక్తమవుతోంది.

అయితే, ఇప్పటివరకు ఈ వైరస్ మానవులకు సోకినట్లు ఎక్కడా ఆధారాలు లేవని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. ఇది కేవలం శాస్త్రీయంగా గుర్తించిన ఒక సంభావ్య ముప్పు మాత్రమేనని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. జంతువుల నుంచి మానవులకు వైరస్‌లు వ్యాపించే (జూనోటిక్) ప్రమాదాలను ముందుగానే పసిగట్టేందుకే ఈ పరిశోధనలు చేస్తున్నట్లు వివరించారు.

**నిఘా ఎందుకు అవసరం?**

గబ్బిలాలు అనేక రకాల వైరస్‌లకు సహజ ఆశ్రయాలుగా ఉంటాయి. వాటిపై నిరంతరం నిఘా పెట్టడం ద్వారా కొత్త ఆరోగ్య ముప్పులను ముందుగానే గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. కోవిడ్-19 మహమ్మారి తర్వాత వన్యప్రాణుల్లోని వైరస్‌లపై ప్రపంచవ్యాప్తంగా పర్యవేక్షణ పెరిగింది. భవిష్యత్ మహమ్మారులను నివారించడానికి ఇలాంటి ముందస్తు హెచ్చరికలు, అంతర్జాతీయ శాస్త్రీయ సహకారం ఎంతో కీలకమని ఈ అధ్యయనం గుర్తుచేస్తోంది.

# భార్యను గదిలో బంధించి.. అత్తపై అల్లుడి లైంగికదాడి



**సంగారెడ్డి మే 9 (ప్రజావినికిడి):**

సంగారెడ్డి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండటంతో సర్దిచెప్పడానికి వచ్చిన అత్తపైనే అల్లుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. భార్యను గదిలో నిర్బంధించి ఈ అమానుషానికి ఒడిగట్టాడు. వట్‌పల్లి మండలం ఖదీరాబాద్‌లో బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖదీరాబాద్ గ్రామానికి చెందిన దంపతుల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. భర్త రోజూ మద్యం తాగి వచ్చి గొడవ పడుతున్నాడని భార్య తన తల్లికి మొరపెట్టుకుంది. దీంతో వారికి సర్దిచెప్పేందుకు తల్లి ఈ నెల 6న కుమార్తె ఇంటికి వచ్చింది. ఆ రోజు కూడా అల్లుడు మద్యం సేవించి భార్యతో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో అత్త అడ్డుకోవడంతో ఆగ్రహానికి గురైన నిందితుడు, ముందుగా భార్యను ఒక గదిలో బంధించాడు. ఆ తర్వాత అత్తను మరో గదిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బాధితుల ఫిర్యాదుతో జోగిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ అనిల్‌కుమార్ తెలిపారు

# ఆల్మాస్‌పేటకు టిప్పు సర్కిల్‌గా పేరు

## ఆందోళనకు దిగిన హిందూ సంఘాలు

### ఇరువర్గాల దాడులతో ఉద్రిక్తం..పోలీసుల లాఠీ-ఛార్జ్

**కడప, మే 9 (ప్రజావినికిడి):**





నగరంలోని ఆల్మాస్ పేట సర్కిల్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. సర్కిల్‌ను టిప్పు సుల్తాన్ సర్కిల్‌గా మార్చడంపై వివాదం చెలరేగింది. ఆల్మాస్ పేట సర్కిల్‌కు టిప్పు సుల్తాన్ పేరు పెట్టడాన్ని ఓ వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. హనుమాన్ సర్కిల్‌గా మార్చాలని పట్టుబడుతోంది. టిప్పు సుల్తాన్ పేరును కొనసాగించాలని మరో వర్గం ఆందోళనకు దిగింది. దీంతో సర్కిల్ వద్ద ఇరువర్గాలు ఆందోళనకు దిగాయి. ఇరువర్గాలకు చెందిన మద్దతుదారులు భారీగా అక్కడకు చేరుకున్నారు. సమాచారం అందిన వెంటనే పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలు అక్కడకు చేరుకున్నాయి. రెచ్చిపోయిన ఇరువర్గాలు పరస్పరం రాళ్ల దాడులకు దిగాయి. ఈ దాడుల్లో తాలూకా సీఐ నరసింహారావు, మరో ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వెంటనే పోలీసులు లాఠీచార్జి చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.

---------

# తమిళనాట భేతాళ ప్రశ్నలు ?

**మే 9(ప్రజావినికిడి):**

తమిళనాట ప్రతిష్ఠంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్ఠగా చూడాలి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతాయన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఓకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది.



అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్‌కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానాఇకి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది. అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట గందరగోళం సృష్టించాలని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా ప్రతిష్ఠంభన వీడలేదు. విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇదంతా కేవలం మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు సమకూర్చడంలో చేస్తున్న జాప్యంగానే చయేడాలి.

----------

# కొత్త అవతారంలోకి రోహిత్ శర్మ!



ఇండియన్ క్రికెట్ దిగ్గజం, సిక్సర్ల మెషిన్ రోహిత్ శర్మ ఇప్పుడు సరికొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతున్నాడు. కేవలం క్రికెట్ పిచ్‌కే పరిమితం కాకుండా టెలివిజన్ ప్రపంచంలోకి తన అరంగేట్రం ఖరారు చేశాడు. దీనికి సంబంధించిన ఒక ఇంట్రెస్టింగ్ టీజర్‌ను సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్ రిలీజ్ చేసింది. ఈ టీజర్ చూస్తుంటే రోహిత్ ఒక స్పెషల్ షోతో రాబోతున్నట్లు అర్థమవుతోంది. త్వరలోనే ఈ షో టైటిల్, కాన్సెప్ట్ గురించి మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ తరపున రోహిత్ శర్మ తన క్లాస్ చూపిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనే 55.25 సగటుతో 221 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 174.01 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేస్తూ పాత రోహిత్ ను గుర్తు చేస్తున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా 7,267 పరుగులతో రికార్డుల్లో ఉన్నాడు. కెప్టెన్‌గా ముంబైకి ఐదు టైటిల్స్ అందించిన ఘనత కూడా అతనికే సొంతం. 2007లో అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టిన రోహిత్, మూడు ఫార్మాట్లలో తిరుగులేని ప్లేయర్ గా ఎదిగాడు. ఓవరాల్ గా 508 మ్యాచ్‌ల్లో 20,109 పరుగులు సాధించాడు. ఇందులో 50 సెంచరీలు, 111 అర్ధసెంచరీలు ఉన్నాయి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలను కెప్టెన్ గా, ప్లేయర్ గా గెలిచిన అరుదైన రికార్డు రోహిత్ ఖాతాలో ఉంది. టీ20 ఇంటర్నేషనల్స్ లో 4,231 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచిన రోహిత్, 2024 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత ఆ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం రోహిత్ ఫోకస్ అంతా 2027లో సౌత్ ఆఫ్రికా, జింబాబ్వే వేదికలుగా జరగబోయే వన్డే వరల్డ్ కప్ మీద ఉంది. ఇందుకోసం అతను తన ఫిట్‌నెస్ ను భారీగా మెరుగుపరుచుకున్నాడు. వన్డేల్లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక ఆటగాడు రోహిత్. 264 పరుగుల అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉంది. టెస్టుల్లో కూడా 40కి పైగా సగటుతో 4,301 పరుగులు చేసి తన సత్తా చాటుకున్నాడు. రోహిత్ కేవలం బ్యాటింగ్ తోనే కాదు, మైదానంలో తన హావభావాలు, స్టంప్ మైక్ లో రికార్డ్ అయ్యే సరదా మాటలతో ఎప్పుడూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ ఉంటాడు. అతని కామెడీ టైమింగ్, సెటైర్లు నెటిజన్లకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తాయి. బహుశా ఇదే క్వాలిటీ అతన్ని ఇప్పుడు టీవీ షో వైపు నడిపించి ఉండొచ్చు. క్రికెట్ పిచ్ పై ప్రత్యర్థులను వణికించే హిట్‌మ్యాన్, ఇప్పుడు బుల్లితెరపై ప్రేక్షకులను ఎలా మెప్పిస్తాడో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సీఎస్కే నుంచి వైదొలగిన ధోనీ!



ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ధోనీ అసలు కనిపించడం లేదు. అదిగో వస్తున్నాడు..ఇదిగో వస్తున్నాడని చెప్పి..ఇప్పుడు లీగ్ చివరి దశకు చేరుకుంది. అయితే ధోనీ రాకపై ఇప్పుడు అతని ఫ్యాన్స్‌కు షాకింగ్ వార్త తెలుస్తోంది. ఎంఎస్ ధోనీ ఇకపై ఆటగాడిగా కొనసాగడం కష్టంగా పరిస్థితి కనిపిస్తోంది. కానీ, ధోనీ రిటైర్మెంట్‌పై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సీఎస్కే నుండి రిటైర్ అయిన తర్వాత ధోనీకి క్రికెట్‌తో ఎలాంటి సంబంధం లేదని మైఖేల్ క్లార్క్ సంచలన ప్రకటన చేశారు. సీఎస్కే జట్టుకు ప్రతీక అయిన ధోనీ 2026 ఐపీఎల్ సిరీస్‌తో రిటైర్ అయినట్టే అని.. సీఎస్కే జట్టులో అతనికి కీలక పాత్ర ఇస్తానని చెబుతున్న తరుణంలో, రిటైర్మెంట్ తర్వాత తన ఆటతో ఎలాంటి సంబంధం ఉండదని ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మైఖేల్ క్లార్క్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అనగానే మనకు గుర్తొచ్చే ముందుగా ధోనీదే. అయితే, అతను ఈ ఏడాది ఐపీఎల్‌తో రిటైర్ అవుతాడని అంటున్నారు. ఈ సీజన్ ప్రారంభంలో ధోనీ ఆడతాడని భావించినా.. గాయం కారణంగా 2026 ఐపీఎల్ ప్రారంభం నుంచే ఆటకు దూరమయ్యాడు. ఈ విషయం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. గత ఐపీఎల్ సీజన్‌లోనే నడుము నొప్పితో బాధపడిన అతను, ఈ సీజన్‌లో కూడా దానితో ఇబ్బంది పడుతున్నాడు. ఈ కారణంగా, అతను ఇంకా చెన్నై తుదిజట్టులో అవకాశం ఉండడం లేదు.ఎంఎస్ ధోనీ నెట్స్‌లో ప్రాక్టీస్ కొనసాగిస్తూ బ్యాటింగ్‌లో రాణిస్తున్నాడని సీఎస్‌కే జట్టు కోచ్‌లు చెబుతున్నారు. అయితే, అతను పరుగెత్తి పరుగులు చేయలేకపోతున్నాడని అంటున్నారు. ఈ కారణంగా, అతనికి ఇంకా జట్టులో చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మైఖేల్ క్లార్క్ ధోనీ గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. ఇటీవలే ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న మైఖేల్ క్లార్క్ ఈ విధంగా స్పందించాడు. “ధోనీ కంటే గొప్ప వికెట్ కీపర్ మరొకరు ఉన్నారని నన్ను ఎవరూ ఒప్పించలేరు. ధోనీ నేటికీ టీ20 క్రికెట్‌లో అత్యుత్తమ వికెట్ కీపర్‌లలో ఒకడు. అతను సాధారణ ఆటగాడు కాదు, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న క్రికెట్ దిగ్గజం. కాబట్టి, అతను రిటైర్ అవ్వాలని చెప్పేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి” అని అన్నాడు. ధోనీ రిటైర్ అయ్యాక, అతను క్రికెట్ ప్రపంచంలో కనిపించకోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అదే విధంగా ధోనీ కామెంటరీ చేసే అవకాశం కూడా తక్కువగానే ఉంది. కానీ, అతను చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు రాబోయే కాలంలో మెంటార్‌గా పనిచేసినా ఆశ్చర్యం అక్కర్లేదు. అతను పూర్తిస్థాయి కోచ్‌గా వ్యవహరించడం కూడా సాధ్యం కాదు. కాబట్టి అభిమానులు ఉత్సాహం పరచడం సహా జట్టును దగ్గరుండి ప్రోత్సహించేందుకు ధోనీ అవసరం ఉండొచ్చు.

# వినేశ్ ఫొగాట్‌కు డబ్ల్యూఎఫ్ఐ షోకాజ్ నోటీసులు



స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) శనివారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆమె క్రమశిక్షణారాహిత్యానికి, డోపింగ్ నిరోధక నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఆరోపించింది. రిటైర్ అయిన అథ్లెట్లు, తిరిగి పోటీల్లో పాల్గొనాలంటే, యూడబ్ల్యూడబ్ల్యూ డోపింగ్ నిరోధక నిబంధనల ప్రకారం, ముందస్తుగా 6 నెలల నోటీసును తప్పనిసరిగా ఇవ్వాలి. కానీ వినేశ్ దీనిని పాటించలేదని, అందుకే ఆమెను 2026 జూన్ 26 వరకు దేశీయ ఈవెంట్లలో పోటీ చేయడానికి అనర్హురాలిగా ప్రకటిస్తున్నట్లు సమాఖ్య పేర్కొంది. డబ్ల్యూఎఫ్ఐ తన 15 పేజీల నోటీసులో, వినేశ్ ప్రవర్తన దేశానికి అవమానం కలిగించిదని, భారత రెజ్లింగ్ ప్రతిష్టను దెబ్బతీసిందని పేర్కొంది. డబ్ల్యూఎఫ్ఐ రాజ్యాంగం, యూడబ్ల్యూడబ్ల్యూ అంతర్జాతీయ రెజ్లింగ్ నిబంధనలు, డోపింగ్ నిరోధక నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించింది. వినేశ్‌పై ప్రధానంగా 4 ఆరోపణలు చేసిన భారత రెజ్లింగ్ సమాఖ్య, వాటికి ఆమె వివరణ ఇవ్వాలని కోరింది. అవి ఏమిటంటే 2024 పారిస్ ఒలింపిక్స్‌లో బరువు పెరగడం వల్ల అనర్హతకు గురవ్వడం, డోపింగ్ నిరోధక నిబంధనల ప్రకారం, అథ్లెట్ ఎక్కడ ఉన్నారో తెలపాలి (వేర్ ఎబౌట్స్). కానీ ఆమె ఆ విషయాన్ని ఎందుకు చెప్పలేదు. 2024 మార్చిలో ఐఓఏ నియమించిన అడ్-హాక్ ప్యానెల్ నిర్వహించిన సెలక్షన్ ట్రయల్స్‌లో ఆమె రెండు వేర్వేరు బరువు విభాగాల్లో పోటీ చేయడం. ఇంకా క్రమశిక్షణ రాహిత్యానికి సంబంధించిన ఆరోపణలపై వినేశ్ వివరణ ఇవ్వాలని భారత రెజ్లింగ్ సమాఖ్య తేల్చిచెప్పింది. మరోవైపు మే 10 నుంచి మే 12 వరకు గోండాలో జరగనున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌తో సహా ఏ దేశీయ ఈవెంట్‌లోనూ వినేశ్ ఫొగాట్ పాల్గొనడానికి అర్హురాలు కాదని భారత రెజ్లింగ్ సమాఖ్య స్పష్టం చేసింది. ఈ ఏడాది జూన్ 26 వరకు ఇది వర్తిస్తుందని పేర్కొంది. వాస్తవానికి ఈ టోర్నమెంట్‌ను తన పునరాగమనం (కమ్-బ్యాక్) ఈవెంట్‌గా వాడుకోవాలని వినేశ్ ఫొగాట్ భావించారు. కానీ తాజా నిషేధంతో ఆమె అందులో పాల్గొనే అవకాశాన్ని కోల్పోయారు.”ఇకపై ఏ రెజ్లింగ్ పోటీల్లోనైనా ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం వహించాలంటే, వినేశ్ ఫొగాట్ ఎలాంటి డోపింగ్ నిరోధక నియమాలను ఉల్లంఘించలేదని ఫెడరేషన్ సంతృప్తి చెందాలి” అని డబ్ల్యూఎఫ్ఐ తన నోటీసులో పేర్కొంది. అయితే ఈ నోటీసుపై స్పందించడానికి ఆమెకు 14 రోజుల సమయం ఇచ్చారు. పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్ మ్యాచ్‌లో అధిక బరువు కారణంగా వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడింది. దీనితో ఆమె 2024లో రిటైర్‌మెంట్ ప్రకటించారు. అయితే తర్వాత మనస్సు మార్చుకున్న ఆమె, గోండాలో ప్రారంభమయ్యే నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ ఈవెంట్‌లో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు. అయితే తాను గోండా ఈవెంట్‌లో పాల్గొనకుండా డబ్ల్యూఎఫ్ఐ అడ్డుకుంటోందని వినేశ్ ఇంతకు ముందే ఆరోపించారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఫిర్యాదు చేసిన ఆరుగురిలో తాను కూడా ఉండడమే ఇందుకు కారణమని ఆమె పేర్కొన్నారు. అయితే, వాడా (డబ్ల్యూఏడీఏ) నిబంధనలు పాటించడం విషయంలో రాజీ పడలేమని, వినేశ్ తన అర్హతను కచ్చితంగా నిరూపించుకోవాల్సి ఉంటుందని భారత రెజ్లింగ్ సమాఖ్య స్పష్టం చేసింది. “వాడా నిబంధనలను వినేశ్ సరిగ్గా పాటించారో, లేదో మనం చూడాలి. రిటైర్‌మెంట్ తర్వాత తిరిగి క్రీడల్లోకి రావడానికి అవసరమైన అర్హతలను ఆమె సాధించినట్లు ఇంకా రుజువు కాలేదు. మళ్లీ పోటీ చేయడానికి అర్హత సాధించాలంటే, ఆమె తప్పనిసరిగా 6 నెలల నోటీసు వ్యవధిని పూర్తి చేయాలి” అని డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు సంజయ్ సింగ్ పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్ నాటి సమస్యలను లేవనెత్తి, వాటి ఆధారంగా షోకాజ్ నోటీసులు ఎందుకు జారీ చేశారని విలేకరులు ప్రశ్నించగా, “ఆ సమయంలో డబ్ల్యూఎఫ్ఐ సైడ్‌లైన్స్‌లో ఉంది. తాత్కాలిక కమిటీయే వ్యవహారాన్నీ నడుపుతోంది. అంతేకాక, ఆమె పారిస్ గేమ్స్ తరువాత రిటైర్ అయ్యారు. కనుక ప్రశ్నలు అడగడానికి సమయం లేకుండా పోయింది. మళ్లీ ఇప్పుడు ఆమె తిరిగి రావాలని అనుకుంటున్నారు కాబట్టి సమాఖ్య అడిగిన వాటికి వివరణ ఇచ్చితీరాలి” అని సంజయ్ సింగ్ స్పష్టం చేశారు.

# క్రీడా మంత్రిగా మాజీ క్రికెటర్!

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మాజీ టీమిండియా పేసర్ అశోక్ దిండా నూతన క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో, క్రీడా రంగంలో విశేష అనుభవమున్న దిండాకు ఈ పదవి దక్కింది.

బీజేపీ మొత్తం 294 స్థానాలకు గాను 206 సీట్లను గెలుచుకుని అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ విజయ పరంపరలో దిండా మొయినా నియోజకవర్గం నుంచి వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2021లో తొలిసారి ఎమ్మెల్యే అయిన ఆయన, ప్రతిపక్ష హోదా నుంచి ఇప్పుడు నేరుగా కేబినెట్ మంత్రిగా పదోన్నతి పొందారు. మంత్రి పదవి కోసం ఎమ్మెల్యే సౌరవ్ సిక్దర్, మాజీ హాకీ స్టార్ భరత్ ఛెత్రి వంటి వారి నుంచి అశోక్ దిండాకు తీవ్ర పోటీ ఎదురైంది.

క్రీడా రంగంలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవం, క్షేత్రస్థాయి సమస్యలపై అవగాహన బెంగాల్ క్రీడలకు మేలు చేస్తాయని భావించిన అధిష్టానం, దిండా వైపే మొగ్గు చూపింది.బెంగాల్ క్రీడా శాఖ బాధ్యతలు వరుసగా ఇద్దరు క్రికెటర్లకే దక్కడం విశేషం. గత తృణమూల్ ప్రభుత్వంలో మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ క్రీడా మంత్రిగా ఉండగా, ఇప్పుడు అశోక్ దిండా ఆ బాధ్యతలను స్వీకరించారు. అశోక్ దిండా క్రికెట్ కెరీర్‌కు క్రీడాభిమానుల్లో గొప్ప గౌరవం ఉంది. 2008లో ఐపీఎల్ ద్వారా వెలుగులోకి వచ్చి, తనదైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు.భారత్ తరపున 13 వన్డేలు, 9 టీ20లు ఆడిన ఆయన, డొమెస్టిక్ క్రికెట్‌లో బెంగాల్ జట్టుకు వెన్నెముకగా నిలిచారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఏకంగా 420 వికెట్లు పడగొట్టి తన సత్తా చాటారు. 2021లో క్రికెట్‌కు స్వస్తి చెప్పిన దిండా, ఇప్పుడు రాజకీయ మైదానంలో క్రీడా మంత్రిగా తన రెండో ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించారు.

# అక్షర్ పటేల్ బ్యాటింగ్ వైఫల్యం..

ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ముఖ్యంగా ఆ జట్టు సారథి అక్షర్ పటేల్ బ్యాటింగ్ ఫామ్ టీమ్ మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. శుక్రవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ అక్షర్ కు ఒక పీడకలలా మిగిలిపోయింది. ఈ సీజన్ లో అతను బ్యాట్ తో అస్సలు ప్రభావం చూపలేకపోతున్నాడు. తాజా మ్యాచ్ లో విఫలం అవ్వడం ద్వారా ఐపీఎల్ చరిత్రలోనే ఒక చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. ఒక ఐపీఎల్ సీజన్ లో కనీసం 7 ఇన్నింగ్స్ లు ఆడిన కెప్టెన్లను పరిగణనలోకి తీసుకుంటే, అక్షర్ పటేల్ యావరేజ్ (6.28) రెండో స్థానంలో ఉంది. ఈ లిస్ట్ లో అగ్రస్థానంలో రాజస్థాన్ రాయల్స్ మాజీ కెప్టెన్ షేన్ వార్న్ (2.00 యావరేజ్, 2010 సీజన్) ఉన్నాడు. అక్షర్ తర్వాత ఇయాన్ మోర్గాన్ (11.08), హర్భజన్ సింగ్ (12.00), రవిచంద్రన్ అశ్విన్ (12.75) వంటి వారు ఉన్నారు. భారీ హిట్టింగ్ తో మ్యాచ్ లు గెలిపించాల్సిన కెప్టెన్ ఇలా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితం అవ్వడం ఢిల్లీకి పెద్ద మైనస్ పాయింట్ అయింది. ప్రస్తుత ఐపీఎల్ లో బ్యాటర్లు 200 పైచిలుకు స్ట్రైక్ రేట్ తో విరుచుకుపడుతుంటే, అక్షర్ పటేల్ మాత్రం టెస్ట్ మ్యాచ్ ఇన్నింగ్స్ తరహాలో ఆడుతున్నాడు. ఈ సీజన్ లో కనీసం 50 బంతులు ఎదుర్కొన్న ఆటగాళ్లలో అక్షర్ స్ట్రైక్ రేట్ (74.57) అందరికంటే తక్కువ. టీ20 ఫార్మాట్ లో ఇలాంటి బ్యాటింగ్ టీమ్ విజయవకాశాలను దెబ్బతీస్తోంది. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో పరుగులు రాబట్టడంలో అతను పూర్తిగా తడబడుతున్నాడు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో కేకేఆర్ స్పిన్నర్లు సునీల్ నరైన్, అనుకుల్ రాయ్, వరుణ్ చక్రవర్తి ఆతిథ్య జట్టును ఊపిరి తీసుకోనివ్వలేదు. ఓపెనర్లు పాతుమ్ నిసాంక (50), కేఎల్ రాహుల్ (23) మంచి ఆరంభాన్ని ఇచ్చినా, ఆ తర్వాత వచ్చిన మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు కేకేఆర్ స్పిన్ ఉచ్చులో చిక్కుకున్నారు. సునీల్ నరైన్ ప్రమాదకరమైన సమీర్ రిజ్వీని అవుట్ చేయగా, అనుకుల్ రాయ్ ఒకే ఓవర్లో నిశ్శంక, ట్రిస్టన్ స్టబ్స్ లను పెవిలియన్ పంపి ఢిల్లీ వెన్ను విరిచాడు.ఒకానొక దశలో ఢిల్లీ కనీసం 100 పరుగులు కూడా చేయలేని స్థితిలో ఉంది. ఆ సమయంలో యంగ్ ప్లేయర్ అశుతోష్ శర్మ 28 బంతుల్లో 39 పరుగులు చేసి స్కోరును 142కు చేర్చాడు. అతని పోరాటం లేకపోతే ఢిల్లీ పరువు దక్కేది కాదు. అక్షర్ పటేల్ ఫామ్ పై ఢిల్లీ కోచ్ హేమాంగ్ బదానీ స్పందిస్తూ.. ప్రదర్శన చేయాలి లేదా తప్పుకోవాలి’ అనే స్థితిలో జట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ తన తర్వాతి మ్యాచ్ లలో పుంజుకోవాలంటే కెప్టెన్ అక్షర్ పటేల్ బ్యాట్ ఝుళిపించడం చాలా ముఖ్యం.




# యశస్వి జైస్వాల్‌పై రెండేళ్ల నిషేధం



టీమిండియా భవిష్యత్తు స్టార్లుగా వెలుగొందుతున్న యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలు ఇప్పుడు అనూహ్యమైన చిక్కుల్లో పడ్డారు. జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ వీరిద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయడం క్రీడా వర్గాల్లో పెను సంచలనంగా మారింది. డోపింగ్ పరీక్షల కోసం తమ ఆచూకీ (వేర్ అబౌట్స్)- తెలపడంలో విఫలమవ్వడం, అలాగే అధికారులు పరీక్షల కోసం వెళ్లినప్పుడు అందుబాటులో లేకపోవడంతో నాడా ఈ చర్యలు తీసుకుంది. ప్రస్తుతం యశస్వి జైస్వాల్ ఐపీఎల్‌లో బిజీగా ఉండగా.. షఫాలీ వర్మ ప్రపంచకప్ విజయానంతరం విరామంలో ఉంది. అంతర్జాతీయ క్రీడా నిబంధనల ప్రకారం.. ‘రిజిస్టర్డ్ టెస్టింగ్ పూల్’లో ఉన్న ప్రతి అథ్లెట్ తమ రోజువారీ షెడ్యూల్‌ను నాడా యాప్‌లో అప్‌డేట్ చేయాలి. దీనిని ‘వేర్ అబౌట్స్’ అంటారు. అంటే అధికారులు నోటీసు ఇవ్వకుండా ఏ సమయంలోనైనా వచ్చి డోపింగ్ శాంపిల్స్ సేకరించే అధికారం కలిగి ఉంటారు. యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలు తాము రిజిస్టర్ చేసిన ప్రదేశాల్లో అధికారులు తనిఖీకి వెళ్లినప్పుడు అక్కడ లేకపోవడంతో దీనిని నిబంధనల ఉల్లంఘనగా నాడా పరిగణించింది. క్రీడాకారులకు ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. ‘వేర్ అబౌట్స్ ఫెయిల్యూర్’ చట్టం ప్రకారం.. 12 నెలల వ్యవధిలో మూడుసార్లు ఇలా పరీక్షలకు గైర్హాజరైతే.. అది డోపింగ్ టెస్టులో ఫెయిల్ అయిన దానితో సమానంగా పరిగణించబడుతుంది. ఒకవేళ వీరు ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోతే.. విచారణ అనంతరం వీరిద్దరిపై గరిష్టంగా రెండేళ్ల వరకు నిషేధం విధించే అవకాశం ఉంది. అదే జరిగితే వీరి కెరీర్ తీవ్రమైన సంక్షోభంలో పడే ప్రమాదం ఉంది. ఈ నోటీసులు కేవలం ఆ ఇద్దరు ఆటగాళ్లకే కాదు, మొత్తం భారత క్రికెట్‌కే పెద్ద ఆందోళనగా మారాయి. యశస్వి జైస్వాల్ రాజస్థాన్ రాయల్స్ జట్టులో కీలక ఆటగాడు మాత్రమే కాదు.. టీమిండియా ఓపెనింగ్ విభాగంలో విశ్వసనీయమైన ప్లేయర్. అలాగే షఫాలీ వర్మ మహిళా క్రికెట్‌లో విధ్వంసకర బ్యాటర్. వీరిద్దరూ లేకపోవడం అంటే జట్టు బలహీనపడటమే. ముఖ్యంగా ఐపీఎల్ కీలక దశలో ఉండగా యశస్వి జైస్వాల్‌కు ఇటువంటి నోటీసులు రావడం రాజస్థాన్ యాజమాన్యానికి పెద్ద తలనొప్పిగా మారింది. ప్రస్తుతానికి నాడా వీరికి వివరణ ఇచ్చుకోవడానికి కొంత సమయం ఇచ్చింది. తమ ప్రయాణాలు లేదా అత్యవసర కారణాల వల్ల పరీక్షలకు అందుబాటులో లేమని నిరూపించుకోగలిగితే వీరు ఊపిరి పీల్చుకోవచ్చు. లేని పక్షంలో డోపింగ్ విచారణ కమిటీ ముందు హాజరుకావాల్సి ఉంటుంది. బీసీసీఐ ఈ విషయంలో క్రీడాకారులకు ఎలా మద్దతుగా నిలుస్తుంది, ఈ యువ ఆటగాళు తమ కెరీర్‌ను ఎలా కాపాడుకుంటారు అనేది ఇప్పుడు క్రికెట్ అభిమానులందరిలో ఉత్కంఠ నెలకొంది.

# ‘కరుప్పు‘ చిత్రానికి యూకే సెన్సార్ బోర్డు గ్రీన్ సిగ్నల్

తమిళ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం ‘కరుప్పు‘ విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రానికి బ్రిటన్ సెన్సార్ బోర్డు ఎలాంటి కట్స్ లేకుండా ‘అన్ కట్ 15‘ సర్టిఫికేట్ జారీ చేసింది. మే 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రానికి, ఇప్పటికే భారత సెన్సార్ బోర్డు ‘U/A‘ సర్టిఫికేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. యూకే, యూరప్‌లో ఈ సినిమాను పంపిణీ చేస్తున్న అహింస ఎంటర్‌టైన్‌మెంట్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది.“యూకే సెన్సార్ బోర్డు ‘కరుప్పు‘ చిత్రాన్ని వీక్షించి, కట్స్ లేకుండా ‘15‘ రేటింగ్ ఇచ్చింది. మే 14న థియేటర్లలో భారీ పండగ వాతావరణం ఖాయం“ అని నిర్మాణ సంస్థ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. దర్శకుడు ఆర్జే బాలాజీ అద్భుతంగా సినిమాను తీశారని ప్రశంసించింది. గతేడాది సూర్య పుట్టినరోజున విడుదలైన ‘కరుప్పు‘ టీజర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

ఈ చిత్రంలో సూర్య ‘శరవణన్‘ అనే లాయర్ పాత్రలో, అలాగే ‘కరుప్పు‘ అనే మరో పేరుతో కనిపిస్తారని టీజర్ ద్వారా స్పష్టమైంది. పవర్‌ఫుల్ యాక్షన్ సన్నివేశాలు, పంచ్ డైలాగులతో ఇది పూర్తిస్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, యోగి బాబు, నాటి, మలయాళ నటులు ఇంద్రాన్స్, శివాడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, ‘బిగిల్‘, ‘జవాన్‘ వంటి భారీ చిత్రాలకు పనిచేసిన జీకే విష్ణు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం మే 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.






# మనం చేసే పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలి

## : శోభిత ధూళిపాళ

సినీ నటి, హీరో అక్కినేని నాగచైతన్య భార్య శోభిత ధూళిపాళ తన కెరీర్‌తోనే కాకుండా, తన వ్యక్తిత్వంతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. నాగచైతన్యతో వివాహం తర్వాత వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూనే, వృత్తి పరంగా కూడా ఆమె బిజీగా ఉంటున్నారు. దుబాయ్‌కు చెందిన ప్రముఖ తెలుగు ఇన్‌ఫ్లుయెన్సర్ శ్రీలత అడెపల్లి, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగు మహిళలను అభినందిస్తూ ఒక ప్రత్యేక వీడియోను రూపొందించారు. ఈ జాబితాలో శోభిత పేరును కూడా ప్రస్తావించడం విశేషం. ప్రపంచ వేదికలపై తెలుగు వారి ప్రతిభను చాటుతున్న మహిళలందరినీ ఒకే చోట చేర్చి గౌరవించడం అందరినీ ఆకట్టుకుంది.

శ్రీలత పోస్ట్‌పై శోభిత స్పందిస్తూ తన జీవిత సూత్రాన్ని పంచుకున్నారు. జీవితంలో మనం చేసే ప్రతి పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలని... అప్పుడే ఆ క్షణాలు అర్థవంతంగా ఉంటాయని చెప్పారు. ఇతరుల కోసం కాకుండా, మనకు మనం నిజాయతీగా ఉండటం, మనల్ని మనం గౌరవించుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం ద్వారానే సమాజంలో మహిళలు మరింత ఎత్తుకు ఎదుగుతారని తెలిపారు.

# అది వ్యక్తి విజయం కాదు.. ప్రజా విశ్వాసం

## : విజయ్‌కు మద్దతుగా మంచు మనోజ్‌పోస్ట్

తమిళనాడు రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకుంది. వామపక్ష పార్టీలు, విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) మద్దతు ప్రకటించడంతో టీవీకే కూటమి మ్యాజిక్ ఫిగర్‌ను అందుకుంది. ఈ నేపథ్యంలో విజయ్ త్వరలోనే గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటును కోరనున్నారని తెలుస్తోంది.ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేశారు. విజయ్ విజయంపై తన ఆనందాన్ని, అభిప్రాయాలను పంచుకుంటూ మనోజ్ చేసిన వ్యాఖ్యలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. “తమిళనాడులో ప్రజల తీర్పే అత్యున్నత శక్తి. మార్పు కోసం ప్రజలు ఏకం అయితే చరిత్ర కూడా మారిపోతుంది“ అని పేర్కొన్నారు. ఎన్నో విమర్శలు, ట్రోల్స్, అడ్డంకులు ఎదురైనా తన తొలి ఎన్నికల్లోనే విజయ్ సత్తా చాటారని కొనియాడారు.“దళపతి విజయ్ అనే పేరు ఇప్పుడు సామాన్య ప్రజల్లో ఆశకు ప్రతీకగా మారింది. ప్రజలను గుండెల్లో పెట్టుకునే నాయకులను తమిళనాడు ఎప్పుడూ ఆదరిస్తుంది“ అని మనోజ్ పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ విజయం కాదని, మార్పు కోసం ఎదురుచూస్తున్న ప్రజల భావోద్వేగానికి ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. డీఎంకే, ఏఐఏడీఎంకే మళ్లీ ఒక్కటవుతాయన్న ప్రచారాన్ని ఆయన పుకార్లుగా కొట్టిపారేశారు. దశాబ్దాలుగా ప్రజా తీర్పును గౌరవిస్తున్న ఆ పార్టీలకు ప్రజాస్వామ్య విలువల గురించి బాగా తెలుసని అభిప్రాయపడ్డారు.




# జీక్యూ కవర్‌పేజీపై కృతి స్టన్నింగ్ లుక్



వెండితెరపై తన అద్భుత నటనతో కోట్లాదిమంది అభిమానుల మనసు గెలుచుకున్న నటి కృతి సనన్ ఇప్పుడు వ్యాపార రంగంలోనూ అప్రతిహతంగా దూసుకుపోతోంది. ఇటీవల ముంబైలో జరిగిన ప్రతిష్టాత్మక –ఫెమినా బ్యూటీ అవార్డ్స్ 2026– వేడుకలో –బ్యూటీ అంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్– పురస్కారాన్ని అందుకున్నారు. కేవలం గ్లామర్ ప్రపంచానికే పరిమితం కాకుండా.. ఒక పారిశ్రామికవేత్తగా కృతి సాధిస్తున్న విజయాలు సినిమా రంగానికి ఆవల తనకు ఉన్న బలమైన పనితనాన్ని నిరూపిస్తున్నాయి. స్కిన్ కేర్ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ కృతి ప్రారంభించిన వ్యాపార ప్రయాణం ఇప్పుడు ఒక మైలురాయిని చేరుకుంది.

కృతి సనన్ స్థాపించిన స్కిన్ కేర్ బ్రాండ్ –హైఫన్– అనతి కాలంలోనే సౌందర్య సాధనాల పరిశ్రమలో బలమైన ముద్ర వేసింది. సాధారణంగా సెలబ్రిటీలు బ్రాండ్ అంబాసిడర్లుగా మాత్రమే వ్యవహరిస్తుంటారు.. కానీ కృతి మాత్రం అందుకు భిన్నంగా ఉత్పత్తుల అభివృద్ధి.. బ్రాండ్ విజన్ .. క్వాలిటీ కంట్రోల్ వంటి విషయాల్లో స్వయంగా పాల్గొంటున్నారు. శరీరతత్వాన్ని బట్టి హై–పెర్ఫార్మింగ్ సన్‌స్క్రీన్‌లు, బారియర్ రిపేర్ క్రీమ్‌లు – గ్లో బూస్టింగ్ సీరమ్స్ వంటి వినూత్న ఉత్పత్తులను పరిచయం చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకున్నారు.




తన వ్యాపారాన్ని సామాన్యులకు చేరువ చేయడంలో కృతి అనుసరిస్తున్న వ్యూహాలు అద్భుతమనే చెప్పాలి. ఈ రంగంలో ఇప్పటికే పోటీపడుతున్న దీపిక పదుకొనే, కత్రిన లాంటి సీనియర్లకు భిన్నంగా కృతి తన బ్రాండ్ ని సక్సెస్ చేయడంలో సఫలమైంది. సామాన్యుల చర్మ సమస్యలను అర్థం చేసుకుంటూ.. అందరికీ అందుబాటులో ఉండే ధరలలో నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో విజయవంతమైంది. ఈ పారదర్శకతే తనను ఒక సక్సెస్ ఫుల్ అంట్రప్రెన్యూర్‌గా నిలబెట్టింది.వ్యాపారవేత్తగా బిజీగా ఉన్నా.. కృతి తన గ్లామర్ ప్రపంచాన్ని ఏమాత్రం విస్మరించడం లేదు. తాజాగా ప్రఖ్యాత –జీక్యూ– మ్యాగజైన్ కవర్ పేజీపై అదిరిపోయే డిజైనర్ లుక్ తో మెరిసిపోయింది. కృతి రెడ్ టాప్– షార్ట్స్ ధరించి ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సమ్మర్ కి అనుగుణంగా ఉండే విభిన్నమైన డిజైనర్ దుస్తులను ధరించి ఫోజులిచ్చింది. ఈ బ్యూటీ ఆకర్షణీయమైన రూపంతో పాటు .. తను షేర్ చేస్తున్న వ్యక్తిగత విషయాలు కూడా నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. తాను మనసున్న –రొమాంటిక్– వ్యక్తినని, ప్రేమ – సంబంధాల విషయంలో నమ్మకానికి, నిబద్ధతకు, నిజాయితీకి తాను అత్యంత ప్రాధాన్యతనిస్తానని ఈ సందర్భంగా కృతి వెల్లడించారు.సినిమా రంగంలో అగ్ర హీరోయిన్‌గా రాణిస్తూనే.. వ్యాపార రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్న కృతి సనన్ ప్రయాణం బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనం. ఒకవైపు కళాత్మక రంగం.. మరోవైపు సాంకేతికతతో కూడిన స్కిన్ కేర్ బిజినెస్.. రెండింటినీ సమతుల్యం చేస్తూ ఈ బ్యూటీ సాగిస్తున్న ప్రస్థానం నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిస్తోంది. పట్టుదల.. స్పష్టమైన విజన్ ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని కృతి సనన్ నిరూపిస్తున్నారు. 2026లో కృతి అందుకున్న ఈ పురస్కారం కెరీర్‌లో మరొక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. కాక్ టెయిల్ 2లో కృతి సనన్ నయా గ్లామర్‌లి 2026 జూన్ 19న విడుదల కాబోతున్న –కాక్ టెయిల్ 2– చిత్రంలో కృతి సనన్ అల్లీ అనే అత్యంత స్టైలిష్– బోల్డ్ పాత్రలో కనిపిస్తోంది. ఈ సినిమా 2012 నాటి ఒరిజినల్ చిత్రానికి సీక్వెల్ కాకపోయినా అదే తరహా ఆధునిక స్నేహబంధాలు.. క్రిటికల్ ప్రేమ కథాంశంతో రూపొందుతోంది.

# ప్రేమకు లొంగిపోయిన ‘రౌడీ జనార్ధన‘..

## విజయ్ పుట్టినరోజున ఇంట్రెస్టింగ్ పోస్టర్



విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న కొత్త చిత్రం ‘రౌడీ జనార్ధన‘ నుంచి చిత్రబృందం ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఈ స్టిల్ మరింత ఆసక్తిని పెంచింది.విడుదల చేసిన ఈ కొత్త పోస్టర్‌లో విజయ్ దేవరకొండ వర్షంలో తడుస్తూ, చేతిలో రివాల్వర్ పట్టుకుని ఉన్నారు. ఓ యువతి పాదాలను ఆయన తన ఛాతీపై ఉంచుకుని, రొమాంటిక్‌గా చూస్తూ కనిపించారు. చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ పోస్టర్‌ను షేర్ చేస్తూ.. “ప్రపంచంతో పోరాడే మనిషి... కానీ ప్రేమకు మాత్రమే లొంగిపోతాడు. మా రౌడీ జనార్ధన విజయ్ దేవరకొండకు పుట్టినరోజు శుభాకాంక్షలు“ అని క్యాప్షన్ జోడించింది.‘రాజా వారు రాణి గారు‘ చిత్రంతో గుర్తింపు పొందిన రవికిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సరసన కీర్తి సురేశ్ కథానాయికగా నటిస్తోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో విజయ్ దేవరకొండ సరికొత్త గెటప్, డైలాగ్ డెలివరీతో మాస్ అవతారంలో కనిపించి అంచనాలు పెంచేశారు.

1980ల కాలంలో తూర్పు గోదావరి జిల్లా నేపథ్యంలో సాగే ఈ కథను తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో డిసెంబర్ లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613